సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
చిత్తూరు తిరుపతి
బుధవారం 25 జూన్ 2025




## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో...
# వైసీపీ చేసింది గోరంత.. దోచింది కొండంత..

**శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్‌నగర్‌లో కరెంట్ మీటర్లు బాగోతం**

**శ్రీకాళహస్తి పరిశ్రమలు దగ్గర అక్రమ వసూళ్లు**

**మామూలు ఇవ్వకపోతే ఫ్యాక్టరీలు మూసి వేయిస్తా**

**చెరువులు, గుంటలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం**



శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:

శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైయస్సార్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, పీఏలు, సలహాదారులు చేసిన ఘనకార్యాలు అన్నీ ఇన్ని కావు. నియోజకవర్గంలో ప్రతి మండలం. ప్రతి గ్రామంలో ఏదో ఒక రూపంలో దోపిడీ చేసి అన్ని వర్గాలు ప్రజలను మోసం చేసి ఉన్నారు. చేసింది గోరంత. దోచేసింది కొండంత అనే విధంగా పరిపాలన సాగింది.

శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్‌లో నిరుపేదలకు కరెంటు మీటర్లు ఇవ్వాలంటే 50 వేలు ఇవ్వాలని గతంలో పనిచేసిన ఆర్ఐ భాస్కర్ రెడ్డి. గుణశేఖర్ రెడ్డి. సలీంబాయ్. మాజీ విఆర్ఓ బాలమురళిలు కొత్త ప్లాన్ వేయడం జరిగింది. మాజీ ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్ రెడ్డి ద్వారా అప్పటి తహసీల్దార్ జరీనా బేగంను ఇబ్బంది పెట్టి చట్ట వ్యతిరేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. కరెంటు మీటర్లు ఇవ్వాల్సింది విద్యుత్ డిపార్ట్మెంట్ అధికారులను డమ్మీ చేసి దందాలు మొదలుపెట్టారు. కరెంటు మీటర్లు కు రెవెన్యూ సర్టిఫికేట్లు ఇవ్వడం అనేది భారతదేశంలో ఎక్కడా లేదు. శ్రీకాళహస్తిలో వైయస్సార్ పార్టీ పరిపాలనలో దర్జాగా రాజ్యమేలింది. వైయస్సార్ పార్టీ పరిపాలనలో 200 మీటర్లుకు సర్టిఫికెట్లు ఇచ్చి ఒక్కో మీటర్‌కు రూ.50వేలు వసూలు చేయడం జరిగింది. ఈ సంపాదనంతా శ్రీకాళహస్తి వైయస్సార్ పార్టీ పరిపాలనలో . వైయస్సార్ పార్టీ కార్యాలయంలో దొంగలు దొంగలు ఊళ్ళు పంచుకున్నట్టు వాటాలు పంచుకొని పేదలు కడుపు మంటలకు బలైపోయారు. ప్రభుత్వ అసైన్మెంట్ భూములు కబ్జాలు తొట్టంబేడు మండలం తొట్టంబేడు చిలక మహాలక్ష్మి గుడి శ్రీకాళహస్తి పట్టణం మున్సిపాలిటీ దిబ్బలు భూములు కబ్జాలు. గుంటలు. రామచంద్రాపురం తూర్పు భాగంలో గుంట పోరంబోకు భూమి యమహా షోరూం సుధాకర్ రెడ్డి కబ్జా రియల్ ఎస్టేట్ వ్యాపారం. రౌతు సూరమాల. కాసరం. చీయ్యవరం గ్రామాలలో విచ్చలవిడిగా బినామీ పేర్లతో కబ్జాలు చేశారు. చెరువులు. గుంటలు బినామీ పేర్లతో పట్టాలు తీసుకొని రియల్ ఎస్టేట్ వ్యాపారం చేశారు. శ్రీకాళహస్తి

మిగతా 2లో

# మున్సిపాల్టీలో భూ కబ్జాల పర్వం

**పట్టించుకోని మున్సిపల్ అధికారులు**

**లక్షల రూపాయలు చేసే ప్రభుత్వ స్థలాలు.. డ్రైనేజీ కాలువలు మాయం..**

**ఆర్అండ్‌బీ రోడ్లు. ఆక్రమణలు... పట్టించుకోని అధికారులు**





సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:

సూళ్లూరుపేట మున్సిపాలిటీలో భూకబ్జాల పర్వం కొనసాగుతోంది. మున్సిపాల్టీ పరిధిలోని ప్రభుత్వ భూముల, ఫుట్ కబ్జాలు, డ్రినేజి కాలవలు పరంపర కొనసాగుతోంది. ఇటీవల పెరిగిన భూముల రేట్లు, స్థలాల రేట్లు మున్సిపాలిటీ పరిధిలోని రహదారులు, గతంలో ఉన్న ప్రభుత్వ మంచినీటి బావులు వెంబడి కబ్జాల పర్వం కొనసాగుతుంది. సూళ్లూరుపేట మున్సిపల్ పట్టణంలోని కొంతమంది ఆక్రమణదారులకు మునిసిపాలిటీ స్థలాలలు అడ్డాగా మారింది. స్థానికులు ఊహించిన దానికంటే భూముల రేట్లు అధికంగా పెరగటంతో రియల్ మాఫియా దృష్టి ప్రభుత్వ స్థలాలపై పడింది. మున్సిపాలిటీ నిబంధనల మేరకు వదిలిన స్థలాలు, రహదారులు ఇతర అవసరాల మేరకు వదిలిన ఖాళీస్థలాలు ప్రజల అవసరాలకు వినియోగించాల్సి ఉంది. కానీ ఈ భూములు ప్రైవేట్ వ్యక్తులు అప్పనంగా కాజేస్తూ తమ హొటళ్ళు, షాపింగ్‌మాల్స్ యజమానులు ప్లాట్‌ఫాంలు వేసుకుని దర్జాగా ఉంటున్నారు.. కాపాడాల్సిన సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు చోద్యం చూస్తున్నారు. కబ్జాదారులకు వంత పాడుతూ.. చూసీ చూడనట్టు వ్యవహరిస్తుండటంతో భూ కబ్జాదారులు దర్జాగా భూ ఆక్రమణలకు పాల్పడుతున్నట్లు స్థానికులు ఆరోపిస్తున్నారు. దీంతో సూళ్లూరుపేట పట్టణంలో ఉన్న ప్రభుత్వం స్థలాలు అన్ని కనుమరుగయ్యే ప్రమాదం పొంచి ఉందని, ప్రభుత్వ పెద్దలకు ఎన్ని



మిగతా 2లో



## మామిడి రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది

**అన్ని ర్యాంపుల వద్ద వీఆర్‌ఓలను, పోలీస్ కానిస్టేబుళ్లను ఉంచండి**

**ఉద్యానవన, సిరికల్చర్ డైరెక్టర్ డాక్టర్ కే.శ్రీనివాసులు**

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తోతాపురి మామిడి రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం అన్నిచర్యలు తీసుకుంటోందని ఉద్యానవన సిరికల్చర్ డైరెక్టర్ కె.శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం సాయంత్రం దామల్ చెరువు వద్ద గల పలు ర్యాంపులను ఉద్యానవన సిరికల్చర్ డైరెక్టర్ పరిశీలించారు. ర్యాంపుల వద్ద ఉన్న రైతులతో ర్యాంపుదారులు చెల్లిస్తున్న ధరలపై ఆరా తీశారు. రాంపుదారులు రైతులకు టోకన్లను తేదీ

మిగతా 2లో

## ఆలయ పవిత్రత కాపాడడంలో
# నో కాంప్రమైజ్

**అమ్మవారి దర్శనంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు**

**అవినీతి తన దృష్టికి వస్తే చర్యలు చేపడతాం**

**ఫిర్యాదు పెట్టెలను భక్తులు సద్వినియోగం చేసుకోండి**

**కమిషనర్ ఆదేశాలతో ప్రత్యేక సీసీ కెమెరాలు**

**డిప్యూటీ కమిషనర్, బోయకొండ ఆలయ కార్య నిర్వహణ అధికారి జె.ఏకాంబరం**

4 లో






## అందరి సహకారం సమన్వయంతో పని చేస్తా

**చిల్లకూరు, మేజర్‌న్యూస్:** పార్టీ అభ్యున్నతికి అందరి నాయకుల సహకారంతో సమన్వయం చేసుకుంటూ పని చేస్తానని మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు రాజశేఖర్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం తనను కలిసి అభినందనలు తెలిపేందుకు వచ్చిన నాయకులు కార్యకర్తలకు ధన్యవాదాలు తెలిపారు. మండల పార్టీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నికైయ్యేందుకు సహకరించిన అందరికి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం అధ్యక్షులు నివాసంలో మండల ప్రధాన కార్యదర్శి నెల్లటూరు చిరంజీవి, సతీష్‌రెడ్డి, లింగారెడ్డి, ప్రభాకార్‌యాదవ్, మేకల కుమార్, మునిశేఖర్‌గౌడ్, మూగ శంకరయ్య, మేగనూరు వెంకటకృష్ణయ్య రాష్ట్ర మహిళా కార్యదర్శి గుండాల లీలావతి, శ్రీనివాసులు, తెలుగు మహిళ చెరుకూరు పద్మజ, కోట సతీష్‌యాదవ్, సర్వూరపు నాగేశ్వరావునాయుడు, మురళి, చిరంజీవి, షఫి, తదితరులు పార్టీ నాయకులు కార్యకర్తలతో కలసి పెద్ద సంఖ్యలో తరలి వచ్చి ఘనంగా సన్మానించారు. కార్యకర్తలు నాయకులు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు.



## తిరుమూరు చెరువు కలుజు ఎత్తు పెంచాలి

**వాకాడు, మేజర్‌న్యూస్:** మండలంలోని తిరుమూరు చెరువు కలుజు ఎత్తు పెంచి రైతులను ఆదుకోవాలని తిరుమూరు చెరువు ఆయకట్టు. ప్రెసిడెంట్ కుంచం చిన్న వెంకటరమణయ్య మంగళవారం అన్నారు. ఆయన మాట్లాడుతూ 198ఎకరాల విస్తీర్ణం కల్గిన చెరువుకు 1505 ఎకరాల ఆయకట్టు ఉందన్నారు, చెరువు కలజు ఎత్తు తక్కువ కావడంతో సాగునిటీ కొరత కారణంగా పొలాలు ఎండపెట్టుకోవాల్సిన పరిస్థితి దాపరిస్తున్నారు. చెరువు కలజు ఎత్తు పెంచాలని ఇరిగేషన్ అధికారులకు ఇప్పటికే పలుమార్లు పిర్యాదులు చేశామన్నారు. సంబంధిత అధికారులు చొరవ చూపి రభి సాగు చేపట్టక ముందే చెరువు కలజు ఎత్తు పెంచి రైతులను ఆదుకోవాలన్నారు.

## చిల్లకూరులో యువకుడు దారుణ హత్య

**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు పోలీస్‌స్టేషన్ ఎదురుగాఉన్న మేదరి కాలనీలో యువకుడి దారుణ హత్యకు గురై య్యారు. మంగళవారం ఉదయం 11 గంటల సమయంలో చిల్లకూరు వడ్డిపాళెంకు చెందిన అచ్చి ప్రవీణ్ (27)ను బందువైన బండి సుబ్రహ్మణ్యం గొంతు కోసి హత్య చేయడంతోపాటు ఎదురుగా ఉన్న పోలీస్‌స్టేషన్‌కు వెల్లి లొంగి పోవడం విశేషం. రౌడీ షీటర్ అయిన ప్రవీణ్ ఇటీవల మండల పరిధిలోని నాంచారంపేటలో జరిగిన హత్య కేసులో ముద్దాయిగా ఉన్నారు. ప్రవీణ్ హత్య చేసిన సుబ్రహ్మణ్యం కూడా నేర స్వభావం కలిగిన వాడుగా పేర్కొంటున్నారు. గతంలోనూ చిల్లకూరుకు చెందిన చెంగయ్య అనే యువకుడిని గొంతు కోసి హత్యాయత్నం చేయడం విశేషం. ఇతనిపై ఇప్పటికే పలు కేసులు ఉన్నట్లు తెల్సింది. అయితే ప్రవీణ్ హత్యకు కుటుంబాల మద్య నెలకొన్న పాత కక్షలే కారణంగా స్థానికులు పేర్కొంటున్నారు. సంఘటన జరిగిన వెంటనే సిఐ కిషోర్‌కుమార్ అక్కడకు చేరుకుని సంఘటన స్థలిలో పరిశీలన చేయడంతోపాటు పరిసర ప్రాంతంలోని స్తానికులను విచారించారు. అన్ని కోణాల్లో విచారణ చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. ఈ హత్యలో మరో ఇద్దరు కూడ పాల్గొన్నట్లు విచారణ తేలిందని వాళ్లు పరారీలో ఉన్నట్లు పోలీసు వర్గాలు పేర్కొంటున్నాయి. మృత దేహాన్ని గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి పంచ నామ అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించనున్నట్లు తెలిపారు. సంఘటనపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## మున్సిపాల్టీలో భూ కబ్జాల పర్వం

(మొదటిపేజీ తరువాయి)

ఫిర్యాదులు చేసిన బుట్టదాఖలవుతున్నాయని పట్టణ ప్రజలు వాపోతున్నారు.

**దర్జాగా ఫుట్‌పాత్ స్థలాలు, రోడ్డు కబ్జా...** సూళ్లూరుపేట మున్సిపాలిటీ పట్టణ పరిధిలో వ్యాపారస్తులకు.వాహన దారులకు, పాదాచారులకు ఉపయోగ పడే విధంగా విశాల మైన సిమెంటు రోడ్లు ఏర్పాటు చేశారు. కాని బజారు నాలుగు రోడ్లు చిరు వ్యాపారస్తుల మయం అయి పోయింది. ప్రతి షాపు ముందు ఒక చిరు వ్యాపారి. వారి వద్ద నుంచి ప్యాపారస్తులు 100 రూ వసూలు చేస్తున్నారు. అంతే కాకుండ సమయం సందర్భం లేకుండ పార్సిల్ వాహనాలు రావడంతో ఇటు





వాహన దారులు అటు ప్రజలు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం విద్యత్ ట్రాన్స్ పార్మర్లను కూడ వదలకుండ కూరగాయల షాపులు వెలుస్తున్నా మున్సిపాలిటి అధికారులు పట్టించుకోవడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

**ఆర్. అండ్.బి. రోడ్లు ఆక్రమణలు...** సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలో ఉన్న ఆర్‌అండ్‌బీ రోడ్డును వాపారస్తులు రోడ్డుకి ఇరు వైపుల షాపులు యజమానులు ఆక్రమించుకుని తమ వ్యాపారాలను మూడు పువ్వులు. ఆరు కాయలుగా సాగుతుంది. ఆక్రమణలపై పిర్యాదులు చేసిన రాజకీయ నాయుకుల ఒత్తిడిలతో వారిపై చర్యలు సూన్యం. ఇక నైనా మున్సిపాలిటి అధికారులు, ఆర్‌అండ్‌బీ అధికారులు చొరవ తీసుకుని ఆక్రమణలను తొలిగించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## మామిడి రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది

(మొదటిపేజీ తరువాయి)

వారిగా అందిస్తే బాగుంటుందని, అలా అయితే రైతులు ముందుగా వచ్చి ఇక్కడ నిరక్షించాల్సిన అవసరం ఉండదన్నారు. ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వంతో పాటు రాంపుదారులు కూడా రైతులందరికీ అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ర్యాంపుదారులు, ఫల్ప్ ప్రాసెసింగ్ యజమానులు రైతులకు అన్యాయం జరగకుండా మామిడి కొనుగోలు చేయాలని సూచించారు. ప్రతి రాంపు వద్ద విఆర్వోలను, పోలీస్ కానిస్టేబుల్లను తప్పనిసరిగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైతులకు తక్కువ ధర చెల్లించకుండా చూడాలన్నారు. ఉద్యానవన సిరికల్చర్ డైరెక్టర్ మాట్లాడుతూ, ప్రతి చివరి మామిడికాయ వరకు రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయడం జరుగుతుందని ఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు కేజీకి నాలుగు రూపాయలు చొప్పున సబ్సిడీని అందజేస్తుందని, ఆ మొత్తాలను రైతుల ఖాతాలకు నేరుగా జమ చేస్తుందన్నారు.ఎక్కడ కూడా ప్రభుత్వం ఎకరాల పరిమితి విధించలేదని, రైతుల వద్ద ఎంత పంట ఉంటే అంత పంటను జిల్లాలోని పల్ప్ ఇండస్ట్రీలకు అందించవచ్చని ఆయన తెలిపారు. పాకాల మండలం,రామిరెడ్డి ఇండ్లు గ్రామం, ఉప్పరపల్లి గ్రామపంచాయతీలోని సుప్రీం క్వాలిటీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ను తనిఖీ చేశారు. అక్కడే ఉన్న రైతులతో ఉద్యానవన సిరికల్చర్ డైరెక్టర్ పల్ప్ ఇండస్ట్రీల వారు రైతుల వద్దనుండి మామిడికాయలను ఏ ధరకు కొంటున్నారో సదరు వివరాలపై ఆరా తీశారు. ముందుగా వచ్చిన వారికి ముందు



గా టోకెన్ జారీ చేయాలని, అలాగే వారి పేరు, వారి ఊరు, వారి ఫోన్ నెంబర్ తదితర వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. ఎక్కడ కూడా డూప్లికేషన్ లేకుండా చూడాలని ఉద్యానవన సిబ్బందిని ఆదేశించారు. అక్కడే ఉన్న ఉద్యానవన శాఖ వారు కంప్యూటర్లో నమోదు చేసిన రైతుల వివరాలను ఉద్యానవన సిరికల్చర్ డైరెక్టర్ డాక్టర్ కే శ్రీనివాసులు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్, జిల్లా ఉద్యానశాఖ అధికారి దశరథరామి రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్, డిఎంఐఓ సతీష్, మార్కెటింగ్ శాఖ అధికారి సురేంద్ర, పాకాల తహసిల్దార్ సంతోష్ సాయి, హార్టికల్చర్ అధికారి శైలజ, రైతులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి నియోజకవర్గంలో వైసీపీ చేసింది గోరంత.. దోచింది కొండంత..

(మొదటిపేజీ తరువాయి)

మండలం గంగల పూడి. దళితులు భూములు 40 ఎకరాలు దళితులకు తెలియకుండానే బినామీ పేర్లతో విక్రయాలు . కబ్జాలు. జగ్గరాజుపల్లి దళితులకు అన్యాయం. ప్రభుత్వ పరిహారం రాకుండా కాలయాపన. ఈనగలూరు. వేలవేడు. అక్కుర్తి. రామాపురం. బీవీ పురం గొల్లపల్లి. మన్న వరం. తదితర గ్రామాలలో అసైన్మెంట్ భూములను కబ్జాలు చేసి వాటాలు పంచుకున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో మాజీ శాసన సభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి పీఏ టీచర్ గుణశేఖర్ రెడ్డి చల్ల పాలెం అనేక అక్రమాలకు. భూ కబ్జాలకు పాల్పడ్డారు. ప్రధానంగా వైయస్సార్ పార్టీలో దళారులను ఎంపిక చేసి రోజువారి కలెక్షన్లు కు ప్రయోగాలు చేసి మండలాలు వారిగా కబ్జాదారులను ఎంపిక చేశారు. కోట్ల రూపాయలు సంపాదించాడు. ఇతర ప్రాంతాలలో భవంతులు నిర్మించాడు. రేణిగుంట మండలం బియ్యపు పవిత్ర రెడ్డి. వారి అనుచరులు. లే అవుట్లు దగ్గర దందాలు. ఏర్పేడు మండలం గున్నేరి కిషోర్ రెడ్డి. రమణయ్య యాదవ్. జనార్దన్ యాదవ్. తొట్టంబేడు మండలం వెంకటాచలం. వాసుదేవా రెడ్డి. యమహా షోరూం సుధాకర్ రెడ్డి, శ్రీకాళహస్తి రూరల్ మండలం రామాపురం బాల్ రెడ్డి, నాగూర్ రెడ్డి



స్థానికేతరుడు యమహా షోరూం సుధాకర్‌రెడ్డి. నాయుడు పేట గిరిరెడ్డి. శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగర్‌లో కబ్జాదారులు మాజీ బోర్డు మెంబర్లు బుల్లెట్ జయ శ్యామ్. మున్న రాయల్. మైనారిటీ నేతలు ముగ్గురు శ్రీకాళహస్తి పట్టణం రాజీవ్ నగంలో వారికి కంటికి కనబడిన చోట కబ్జా చేసి విక్రయాలు మొదలు పెట్టారు. పిచ్చాటూరు రోడ్డు ఇరువైపులా సుమారు 200మందికి రోడ్డు పోరంబోకు భూములు కబ్జాలు చేసి విక్రయాలు జరిపారు. డబ్బులు ఉన్న ధనవంతులకు విక్రయాలు జరిపి లక్షలు రూపాయలు సొమ్ము వేసుకున్నారు. రోడ్డు ఇరువైపులా అక్రమ కట్టడాలు మొత్తం తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం కూల్చివేశారు. దీని ఫలితంగా విక్రయాలు జరిపిన వారు దర్జాగా తిరుగుతున్నారు. కొనుగోలు చేసిన వారు సర్వనాశనం కావడం జరిగింది. ప్రభుత్వ భూములు. గుంట పోరంబోకు భూములు. గుంటలు. రోడ్డు పోరంబోకులు. కాలువ పోరంబోకు భూములు కబ్జాలు చేసి విక్రయాలు చెయ్యడం జరిగింది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రతి మండలం నుండి సెకండ్ కేడర్ రెవెన్యూ ఉద్యోగులు, సర్వేయర్లు, వీఆర్వోలు ద్వారా రెవిన్యూ రికార్డులు వైఎస్ఆర్ పార్టీ ప్రజా ప్రతినిధి ఇంటికి తెప్పించుకుని గ్రామాలు వారిగా కబ్జాలకు పాల్పడ్డారు. రోడ్డుకు పక్కన ఉన్న భూములను బలవంతంగా అగ్రిమెంట్లు చేసుకోవడం జరిగింది. భూములు ఇవ్వని రైతులుపై అక్రమ కేసులో బనాయించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రతి పంచాయతీలో. రెవెన్యూ గ్రామంలో కబ్జాలకు పాల్పడ్డారు. ప్రతి మండలంలో అక్రమ లేఔట్లు. కబ్జాలు. ఫెన్సింగ్‌లు, ప్రహరీ గోడలు. పేదల భూములు కబ్జాలు చేసి కోట్ల రూపాయలు సంపాదించారు. పై కబ్జాలకు పిఎ గుణ శేఖర్ రెడ్డి కీలక పాత్ర పోషించారు. ఇతను టీచరుగా పనిచేసే హక్కు కోల్పోయారు. శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి. జిల్లా కలెక్టర్ సమగ్రంగా విచారణ జరిపి వైయస్సార్ పార్టీ పరిపాలనలో పీఏగా పనిచేసిన గుణశేఖర్ రెడ్డిని విధులు నుంచి తొలగించి విచారణ చేయాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం పరిశ్రమలు దగ్గర బలవంతపు వసూళ్లు శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట. శ్రీకాళహస్తి. తొట్టంబేడు మండలాలలో వివిధ పరిశ్రమలు దగ్గర అక్రమ వసూళ్లకు పాల్పడ్డారు. మామూలు ఇవ్వని పరిశ్రమలపై బియ్యపు పవిత్ర రెడ్డి. నాయుడుపేట గిరిరెడ్డి. గుణశేఖర్ రెడ్డి. గున్నేరి కిషోర్‌రెడ్డి శ్రీకాళహస్తి నియోజకవర్గం రేణిగుంట. శ్రీకాళహస్తి. తొట్టంబేడు మండలాలలో పరిశ్రమలు దగ్గర అక్రమ వసూళ్లకు పాల్పడ్డారు. మామూలు ఇవ్వని పరిశ్రమలపై బియ్యపు పవిత్ర రెడ్డి వగైరాలు. నాయుడుపేట గిరి రెడ్డి. గుణశేఖర్ రెడ్డి. గున్నేరి కిషోర్‌రెడ్డిలు పరిశ్రమలు అధిపతులు నుండి బలవంతపు వసూళ్లకు పాల్పడ్డారు. ఒక పరిశ్రమ పెద్దను ఉదయం 9 గంటలకు పిలిపించుకొని రాత్రి పది గంటలు వరకు అనేక ఇబ్బందులు పెట్టి బలవంతపు వసూలుకు పాల్పడ్డారు. నెల్లూరులో ఓ నగల దుకాణంలో బంగారం కొనుగోలు చేసి ఒక పరిశ్రమ ఉద్యోగికి ఫోన్ చేసి బిల్లు కట్టమని బలవంతం పెట్టారు. ప్రజా ప్రతినిధులు. ప్రభుత్వ అధికారులు. మేధావులు వాస్తవాలు పరిశీలించి శ్రీకాళహస్తి నియోజక వర్గం వర్గాన్ని అన్ని విధాలా హెూల్సేల్‌గా విక్రయించిన వారిపై సమగ్ర విచారణ జరిపి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని శ్రీకాళహస్తి నియోజకవర్గం ప్రజలు కోరుతున్నారు.

## ఆధార్ సేవలు పునరుద్ధరణ

**వాకాడు, మేజర్‌న్యూస్:** వాకాడు మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాసులు వాకాడు 2 సచివాలయాన్ని మంగళవారం తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ వాకాడు మండలంలో ఎన్నో నెలలుగా నిలిచిపోయి ఉన్న ఆధార్ సర్వీసులను పునరుద్ధరించారని మండల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రస్తుతం వాకాడు-2, నెల్లిపూడి సచివాలయాల్లో అందుబాటులో ఈ ఆధార్ సర్వీస్‌లో ఉన్నాయని ఎంపీడీవో తెలిపారు. నెల్లిపూడి సచివాలయంలో 15 ఆధార్ సర్వీసులు, వాకాడు-2 సచివాలయంలో 10 ఆధార్ సర్వీసులు జరిగాయని ఎంపీడీఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిటల్ అసిస్టెంట్ మౌనిక, జితేంద్ర, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## బాలసదన్‌లో విద్యార్థులకు మైలిక సౌకర్యాలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** గూడూరు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నరశింగరావుపేట లోని బాలసదన్‌లో విద్యార్థులకు మౌలిక సౌకర్యాల కల్పనకు దాతలు ముందుకు రావడం సంతోషమని రోటరీ క్లమ్ అధ్యక్షులు శ్రీదర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఉదయం శ్రీనివాస ఆచారి తన సతీమణి జ్ఞాపకార్థం బాలసదన్ పిల్లలకి స్కూల్ బ్యాగ్‌లు, ప్లేట్లు, గ్లాసులు బహూకరించి, పిల్లలకు భోజనం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో పాస్ట్ అసిస్టెంట్ గవర్నర్ దశరథరామిరెడ్డి కార్యదర్శి రోటేరియన్ జి.జి.నాయుడు, రోటేరియన్స్ బాలకృష్ణ రాజు, ఎన్.వి.రత్నం, కిరణ్ చక్రవర్తి, మల్లయ్య, రాంప్రసాద్, సురేష్ రెడ్డి, రవి కుమార్, సురేష్ బాబు, బాలసదన్ ఇన్చార్జి అరుణ, పిల్లలు పాల్గొన్నారు.




## తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఏకగ్రీవం

**గూడూరు, మేజర్‌న్యూస్:** తెలుగుదేశం పార్టీ గూడూరు రూరల్, అర్బన్ అధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం ఉదయం పార్టీ కార్యాలయంలో ఎన్నకిల పరిశీలకులు శివ కోటారెడ్డి, విజయబాబు, గూడూరు పట్టణ పరిశీలకులు రాదాకృష్ణమ నాయుడు ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమాల్లో గూడూరు పట్టణ అధ్యక్షులుగా పులిమి శ్రీనివాసులు, ప్రధానకార్యదర్శిగా నిమ్మకాయల నరసింహులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శీలం కిరణ్‌కుమార్, బిల్లు చెంచు రామయ్య, అబ్దుల్ రహీం పాల్గొన్నారు. అదేవిధంగా గూడూరు మండల పార్టీ అధ్యక్షులుగా వెంకటేశ్వర్లురాజు, ప్రధాన కార్యదర అమరేంద్రలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నెలబల్లి భాస్కర్‌రెడ్డి, శ్రావణి, సురేంద్ర. పెంచలయ్యలు ఉన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మానవ సేవయే... మానవ సేవ

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి హెూమియో ఆసుపత్రిలో ఏడు సంవత్సరాలు సుదీర్ఘ సేవలు అందించిన ఫార్మాసిస్ట్ టి.తారక్‌నాథ్ పదవీవిరమణ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ప్రస్తుతం ఆయన పుత్తూరులో పనిచేస్తున్న ఆయన శ్రీకాళహస్తి ప్రజలకు అందించిన సేవలకు గుర్తుగా ఆయనను పట్టణ ప్రజలు, ఏరియా ఆసుపత్రి సిబ్బంది మంగళవారం ఆయనతో ఉన్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. ఈ నెల చివరిలో ఆయన పదవీ విరమణ చేయు సందర్భంలో వక్తలు మాట్లాడుతూ శ్రీకాళహస్తిలో హెూమియో వైద్యానికి గుర్తింపు తెచ్చారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి హెూమియో వైద్యులు డాక్టర్ లావణ్య, విశ్రాంత పిహెచ్ఓ జి.రామారావు, ప్రజానాట్మండలి చారులత, సిపిఐ గురవయ్య సిపిఐ గోపి. ముని చందు, భారతి కోలా ప్రేమ ఆశా వర్కర్స్, హాస్పిటల్ నర్సులు సెక్యూరిటీ సిబ్బంది శానిటైజ్ వర్కర్స్ పాల్గొన్నారు.



## శిథిలావస్థలో కల్వర్టు... పట్టించుకోని అధికారులు

**సూళ్లూరుపేటరూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరు పేట మండలం సర్వా రెడ్డి కండ్రిగ గ్రామ సమీపంలో ఉన్న కల్వర్టు శిదిలావస్థకు చేరి రోడ్డుకి ఇరు వైపుల పగళ్ళు కనిపిస్తున్నాయి. కాని ఈ కల్వర్టును ఇటు అధికారులు, అటు. ప్రజాప్రతినిదులు పట్టంచుకోకపోవడంపై ఆ రోడ్డు మార్గాన వెల్లే ప్రజలు పలు విమర్శలు చేస్తున్నారు. సూళ్లూరుపేట నుండి సర్వా రెడ్డి కండ్రిగ గ్రామంనుండి సుమారు 28 గ్రామాల ప్రజలకు ఈ రోడ్డేగతి. ఆటోలు, దివ్యచక్ర వాహానదారులు బిక్కు బిక్కుమంటూ ప్రయాణం చేస్తుంటూరు. తరుచూ ఈ కల్వర్డు వద్ద అనేక మంది గాయాలు పాలైన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా ప్రయాణికులతో వెళ్తున్న ఆటో బాల్తా కొట్టింది. అయితే ఎవరికి ప్రాణ నష్టం జరుగ లేదు. చిన్న చిన్న గాయాలతో బయట పడ్డారు. ఇక నైనా అధికారులు తక్షణమే స్పందించి ఈ కల్వర్టుకు మరా మత్తులు చేపట్టి చుట్టు ప్రక్కల ఉన్న 28 గ్రామాల ప్రజలు కోరుతున్నారు.



## ఇంజనీరింగ్ కళాశాలలో ఎన్‌సీసీ శిక్షణా శిబిరం

**కోట, మేజర్‌న్యూస్:** కోట మండలం విద్యానగర్‌లోని ఎన్‌బీకేఆర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ టెక్నాలజీలో నావల్ యూనిట్ ఎన్‌సీసీ యొక్క వార్షిక శిక్షణా శిబిరం-9 వివిధ సంస్థలలోని విద్యార్థిని, విద్యార్థుల చురుకైన భాగస్వామ్యంతో నిర్వహించబడుతోంది. శిబిర కార్యకలాపాలలో భాగంగా, క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కమాండర్ గణేష్ గోడమ్గవే, క్యాంపు అడ్జటంట్ మల్లికార్జున రెడ్డి, పెంచలయ్య, ప్రసాద్, అనురాగ్ కలసి రెండు క్యాడెట్ల బృందాలు పాల్గొన్న 8 కిలోమీటర్ల దూరాన్ని కవర్ చేస్తూ గుడలి శివాలయానికి ట్రెక్కింగ్ యాత్ర నిర్వహించబడింది. క్యాడెట్లు సుందరమైన అందం, సహజ పరిసరాలను ఆస్వాదిస్తూ గొప్ప అనుభవాన్ని పొందారు. కొండ దృక్కోణం నుండి స్వర్ణముఖి నది, వరిచేలు, ఉత్కంఠభరితమైన ఆనందాన్ని అందించాయి. క్యాడెట్లు మెట్లు ఎక్కడంలో కూడా చురుకుగా పాల్గొన్నారు. వారి శారీరక ఓర్పు, జట్టు స్ఫూర్తిని పెంచుకున్నారు.

డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కమాండర్ దినేష్ శిబిరాన్ని సందర్శించి క్యాడెట్లతో సంభాషించారు. శిబిరం ఏర్పాట్లపై ఆయన ఎంతో సంతృప్తి వ్యక్తం చేశారు. క్యాడెట్ల ఉత్సాహాన్ని ప్రశంసించారు. మధ్యాహ్నం, అగ్నిమాపక శాఖ అధికారులు స్టేషన్ అగ్నిమాపక అధికారి శ్రీనివాస్, సిబ్బంది అగ్నిమాపక భద్రత, అగ్నిమాపక పద్ధతులపై సమాచార సెషన్ నిర్వహించారు. ఇక్కడ క్యాడెట్లకు అగ్నిమాపక చర్యలు ఏమిటి, ఎలా, ఎందుకు అనే దానిపై వివరించబడ్డాయి. ముఖ్యంగా ఇంట్లో గ్యాస్ సిలిండర్‌లపై అవగాహన, అవి ప్రమాదంలో ఉన్నప్పుడు ఏమి చేయాలి,



అగ్నిప్రమాదాలు సంభావించినప్పుడు ఆవ్యక్తులను ఎలా సురక్షతమైన ప్రాంతాలకు చేరావేయాలి, కాడేట్స్‌కి అత్యవసర పరిస్థితులపై అవగాహన, సంసిద్ధతను పెంచాయి. సాయంత్రం ఖో-ఖో, వాలీ బాల్, బాస్కెట్బాల్ జట్లు ఏర్పడ్డాయి. శారీరక దృఢత్వం, జట్టు సమన్వయాన్ని ప్రోత్సహించడానికి ప్రాక్టీస్ సెషన్లు జరిగాయి. రాత్రి తరువాత, ఓపెన్ ఎయిర్ ఆడిటోరియంలో సాంస్కృతిక ప్రాక్టీస్ సెషన్లు జరిగాయి. ఇక్కడ క్యాడెట్లు రాబోయే సాంస్కృతిక ప్రదర్శనల కోసం ఉత్సాహంగా సిద్ధమయ్యారు. శిబిరానికి అందించిన అద్భుతమైన సౌకర్యాలు, మద్దతును డిప్యూటీ క్యాంప్ కమాండెంట్ లెఫ్టినెంట్ కమాండర్ దినేష్ అభినందించారు. కరస్పాండెంట్ ఎన్.రామ్‌కుమార్ సహకారం, ఆతిథ్యం ఇచ్చినందుకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు.



## జులై 5న జాతీయ లోక్ అదాలత్

**గూడూరు, మేజర్‌న్యూస్:** జాతీయ లోక్ అదాలత్‌లో కేసులు రాజీ అయ్యేలా కక్షిదారులకు గ్రామ స్థాయి నుంచి అవగామన కల్పించి విజయవంతం చేయాలని 7వ అడిషనల్ డిస్ట్రిక్ జడ్జి కె.వెంకట నాగపవన్ పేర్కొన్నారు. మంగళవారం ఉదయం నిర్వహించిన సమావేశంలో జడ్జి కె.వెంకట నాగ పవన్ మాట్లాడుతూ జులై 5వ తేదీన గూడూరు కోర్టు ప్రాంగణంలో జరిగే జాతీయ లోక్‌అదాలత్‌ను జయప్రదం చేయాలని, పెండింగ్‌లో ఉన్న కేసులను పరిష్కరించే దిశగా పోలీసులు చొరవ చూపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి బివి సులోచన రాణి, బార్ సెక్రెటరీ ఎంవి కృష్ణయ్య, లీగల్ ఎయిడ్ కౌన్సిల్ ఎ.కోటేశ్వరరావు, ప్యానల్ అడ్వకేట్ మహబూబ్ బాషా, లోక్ అదాలత్ మెంబర్ జానా సురేష్, సీనియర్ అడ్వకేట్ ఎ.రజనీకాంత్ రెడ్డి, గూడూరు అర్బన్ సిఐ శేఖర్‌బాబు, రూరల్, చిల్లకూరు, మనుబోలు, సైదాపురం ఎస్‌ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సును ప్రారంభించిన కిషోర్ నాయుడు

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:** మండలం మెట్టు ఉన్నత పాఠశాలలో చదివే విద్యార్థుల అవసరాల దృష్ట్యా ఆర్టీసీ బస్సును మంగళవారం తెదేపా చిట్టమూరు మండల అధ్యక్షులు గణపర్తి కిషోర్ నాయుడు ప్రారంభించారు. స్థానిక శాసనసభ్యులు డాక్టర్ పాశిం సునీల్ కుమార్ సహకారంతో కిషోర్‌నాయుడు బస్సును ప్రారంభించారు. మెట్టు నుండి కొండాపురం, జంగాలపల్లి, తిమ్మారెడ్డివాగు వరకు కొనసాగుతున్న బస్సును విద్యార్థుల కోసం పెల్లకూరు, గుణపాడు, మెట్టు వరకు పొడిగించి కిషోర్‌నాయుడు చేతుల మీదుగా మంగళవారం ప్రారంభించారు. విద్యార్థుల అవసరాలకు అడిగిన వెంటనే ఆర్టీసీ బస్సును కొనసాగించడంపై వాకాడు డిఎంకు కిషోర్ నాయుడు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులు పాల్గొన్నారు.



## తెలుగు గంగ నీటిని ఆరూరుకు తీసుకురావాలి : వెంకటరమణయ్య

**చిట్టమూరు, మేజర్‌న్యూస్:**

ఈ ప్రాంత రైతాంగం అవసరాలు దృష్ట్యా తెలుగు గంగ నీటిని చిట్టమూరు మండలం ఆరూరు చెరువు వరకు కొనసాగించాలని స్థానిక తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు కంటేపల్లి వెంకట రమణయ్య కోరారు. మంగళవారం తహశిల్దార్ కార్యాలయం వద్ద మేజర్‌న్యూస్‌తో మాట్లాడారు. ఆరూరు సెగ్మెంట్ పరిధిలోని మూడు పంచాయితీలలో వరిసాగుకు సమాయత్తమైన రైతాంగానికి ప్రస్తుతం తెలుగు గంగ జలాల ఆవశ్యకతపై స్పందిస్తూ గంగ అవసరాలను గుర్తు చేశారు. ఈ ప్రాంతంలో ఆటుపోట్లకు గురై ఆక్వా సాగు అంతరించుకుపోయి పెరిగిన



వ్యవసాయ అవసరాలు దృష్ట్యా రైతాంగ ప్రయోజనాలపై పాలకులు, ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి చర్యలు చేపట్టాలన్నారు. తెలుగు గంగ జలాలను ఆరూరు చెరువుకు కొనసాగించాలన్నారు. ఆక్వా సాగుతో అడుగంటిన భూగర్భ జలాలకు తోడు ఉప్పునీరుగా మారిన తాగునీటితో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజానీకా నికి గంగ నీరు ఉపశమనం కానుంద న్నారు. గంగ నీరు ఆరూరు వరకు చేరితే అడుగంటను భూగర్భ జలాల పెంపుతో పాటు తాగునీటి అవసరాలు తీరేందుకు దోహద పడునుందన్నారు. తెలుగు గంగ నీటి ఆవశ్యకతను గుర్తెరిగి ప్రజా, రైతు సంక్షేమం కోసం తెలుగు గంగ నీటిని ఆరూరు వరకు కొనసాగించేలా చర్యలు చేపట్టాలన్నారు.

# ఆలయ పవిత్రత కాపాడడంలో... నో కాంప్రమైజ్

**- అమ్మవారి దర్శనంలో భక్తులకు అసౌకర్యం కలగకుండా చర్యలు**
**- అవినీతి తన దృష్టికి వస్తే చర్యలు చేపడతాం**
**- ఫిర్యాదు పెట్టెలను భక్తులు సద్వినియోగం చేసుకోండి**
**- కమిషనర్ ఆదేశాలతో ప్రత్యేక సీసీ కెమెరాలు ఏర్పాటు**
**- డిప్యూటీ కమిషనర్, బోయకొండ ఆలయ కార్య నిర్వహణ అధికారి జె. ఏకాంబరం**

ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన చిత్తూరు జిల్లా చౌడేపల్లి మండలంలో వెలసిన బోయకొండ గంగమ్మ దేవాలయంలో అమ్మవారి ఆలయ పవిత్రతను కాపాడడంలో ఎలాంటి కాంప్రమైజ్ ఉండే ప్రసక్తే లేదని అమ్మవారి ప్రతిష్టను ప్రపంచ నలుమూలల వ్యాపించే విధంగా కృషి చేస్తారని డిప్యూటీ కమిషనర్, బోయకొండ ఆలయ ముఖ్య కార్య నిర్వహణ అధికారి జె ఏకాంబరం పేర్కొన్నారు. మంగళవారం బోయకొండ ఆలయంలో భక్తులకు అందుతున్న సౌకర్యాలు, సకాలంలో దర్శనాలు, ఆలయ పవిత్రత, అమ్మవారి ఆదాయానికి గండి అనే అంశాలపై ఆలయ కార్య నిర్వహణ అధికారి ఏకాంబరం ను నేటి దినపత్రిక సూర్య ప్రతినిధి ప్రశ్నించగా ఆయన స్పందిస్తూ ప్రపంచం వ్యాప్తంగా ప్రఖ్యాతిగాంచిన బోయకొండ గంగమ్మ వారి ఆలయ పవిత్రతకు ఎలాంటి భంగం కలగకుండా తాను ఆలయ ముఖ్య కార్య నిర్వహణ అధికారిగా కాకుండా ఓ భక్తుడిగా దగ్గరుండి నిత్యం పర్యవేక్షణ గావిస్తున్నానన్నారు. దేశ , విదేశాల నుండి అమ్మవారి దర్శనం కోసం వచ్చే భక్తులకు అమ్మవారి దర్శనంలో ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఆలయ సిబ్బంది ద్వారా ప్రత్యేక ఏర్పాట్లు గావించడం జరిగిందన్నారు. అలాగే అమ్మవారి రోజువారి నిత్య కైంకర్యాలలో ఆలయ నిబంధనల మేరకు అన్ని పూజలు నిర్వహిస్తున్నామని అన్నిటిలో భక్తులు పాల్గొనే విధంగా అవకాశం కల్పిస్తున్నామన్నారు. ప్రత్యేకించి అమ్మవారిని దర్శించుకోవడంలో భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తిన సమస్యలు ఎవరైనా సృష్టించిన అలాంటి వాటిపై భక్తులు తనకు నేరుగా ఫిర్యాదు చేయవచ్చునని అలా కాని పక్షంలో దేవాలయ పరిసర ప్రాంతాలలో ఫిర్యాదుల పెట్టెలను ఏర్పాటు చేయడం జరిగిందని భక్తులు దానిని సద్వినియం చేసుకోవాలని అన్నారు. రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వుల మేరకు ఆలయంలో గట్టి బందోబస్తు తో పాటు నిరంతరం డేగ కళ్ళతో పర్యవేక్షించేందుకు అధునాతన టెక్నాలజీ కలిగిన సీసీ కెమెరాలను ఏర్పాటు చేయడం కూడా జరిగిందన్నారు. నిరంతరం అమ్మవారికి ధూప దీప నైవేద్య అభిషేకాలు గావించే అయ్యవార్లకు తరచూ తర్ఫీదు ఇవ్వడం జరుగుతోందని అన్నారు. అలాగే వారి విధి నిర్వహణ కూడా ఆలయ నిబంధన మేరకు అమలు పరుస్తున్నామన్నారు. అలాగే ఈ మధ్యకాలంలో ఆలయ లో పాటు పరిసర ప్రాంతాలలో అవినీతి అధికంగా జరుగుతోందని తన దృష్టికి రావడం జరిగిందని తక్షణం అలాంటి వాటిపై దృష్టి కేంద్రీకరించి అలాంటివి జరగకుండా గట్టి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. తమ ఆలయంలో సుమారు 122 మంది సిబ్బంది విధులు నిర్వహిస్తున్నారని రద్దీ సమయాలలో అందరికీ తగిన విధులు అప్పగిస్తూ



భక్తులకు అమ్మవారి దర్శనంలో ఎలాంటి ఇబ్బంది కలగకుండా దర్శనాన్ని కల్పిస్తున్నామని తెలిపారు. అలాగే భక్తులు అత్యంత పవిత్రంగా భావించే ప్రసాద తయారీలో నిబంధనల మేరకు నాణ్యతను పాటిస్తూ రుచికరమైన అమ్మవారి ప్రసాదాన్ని అందిస్తున్నామని ఆలయ ముఖ్య ప్రధాన కార్యనిర్వహణ అధికారి ఏకాంబరం పేర్కొన్నారు. గత వారం నేటి దినపత్రిక సూర్య నందు వచ్చిన దళారుల దందా అనే శీర్షికపై ప్రత్యేక చర్యలు తీసుకునేందుకు ఉపక్రమించానని ఇకపై అలాంటివి ఆలయంలో చోటుచేసుకోకుండా ఉండేందుకు కమిషనర్ ఆదేశాల మేరకు తగిన ప్రణాళికలు రూపొందిస్తున్నానని పేర్కొన్నారు. ఇది ఏమైనా అమ్మవారి ఆదాయానికి ఎలాంటి గండి పడకుండా దళారీ వ్యవస్థను అడ్డుకునేందుకు తన వంతు ప్రత్యేక కృషి చేస్తానని కూడా ఆయన నేటి దినపత్రిక సూర్య ప్రతినిధులకు తెలియజేశారు.

- చిత్తూరుబ్యూరో మేజర్‌న్యూస్

## పన్ను చెల్లింపు దారులు అప్రమత్తంగా ఉండండి

**- టాక్స్ కట్టమని కమిషనర్ పేరుతో ఫేక్ కాల్స్**
**- స్కానర్ పంపి డబ్బులు వసూలుకు ప్రయత్నం**

**చిత్తూరు కార్పొరేషన్‌మేజర్:** సైబర్ నేరగాళ్ల పట్ల పన్ను చెల్లింపుదారులు అప్రమత్తంగా ఉండాలని నగర కమిషనర్ పి నరసింహ ప్రసాద్ చెప్పారు. పన్ను చెల్లించాలని కమిషనర్ పేరుతో ఫేక్ ఫోన్ కాల్స్ చేస్తూ స్కానర్ ద్వారా డబ్బులు చెల్లించాలని మోసం చేస్తున్నారని ఈ విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. పన్ను చెల్లించమని కమిషనర్ ఎవరికి నేరుగా ఫోన్ చేయరని, స్కానర్ కు డబ్బులు పంపమని చెప్పే అవకాశం లేదన్నారు. కానీ నగరపాలక పరిధిలో పలువురు ఆస్తి, ట్రేడ్ లైసెన్స్ దారులకు సైబర్ నేరగాళ్లు ఫోన్ చేసి.. నేను కమిషనర్ మాట్లాడుతున్నా.. పన్నులు ఎందుకు చెల్లించలేదు? టాక్స్ కట్టాలని తెలియదా! స్కానర్ కు డబ్బులు కట్టి ఆపరేటర్ను కలవండి.. అంటూ హడావుడి చేస్తూ వాట్సాప్ లో స్కానర్ కోడ్ పంపిస్తున్నారు. పలు రకాల నెంబర్ నుంచి ఫోన్ కాల్స్ వస్తున్నట్లు గుర్తించారు. ఈ విషయంపై పన్ను చెల్లింపు దారులు అప్రమత్తంగా వ్యవహరించాలని, ఇలాంటి ఫోన్ కాల్స్ కు స్పందించవద్దని, డబ్బులు చెల్లించవద్దన్నారు. ఫేక్ ఫోన్ కాల్స్ పై ఇప్పటికే పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు చెప్పారు. పన్ను చెల్లింపు దారులు ఏమైనా సందేహాలు ఉన్నా, పన్నులు చెల్లించాలన్నా నేరుగా నగరపాలక కార్యాలయంలోని పురసేవ కేంద్రం, వార్డు సచివాలయ పరిధిలో అడ్మిన్ కార్యదర్శిని సంప్రదించాలన్నారు.



## శ్రీకాళహస్తి హాస్టల్ విద్యార్థుల ఘటనపై ఎమ్మెల్యే బొజ్జల వెంటనే స్పందన

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం బీసీ బాలుర వసతి గృహం 16 మంది విద్యార్థులు మంగళవారం ఉదయం తిఫిన్ తిన్న తర్వాత పాఠశాలకు వెళ్లిన వెంటనే వాంతులు చేయడం ప్రారంభించడంతో అనుమానాస్పద ఆహార విషపూరితత కారణంగా అస్వస్థతకు గురయ్యారు. విషయం తెలిసిన వెంటనే ఉపాధ్యాయులు మరియు వార్డెన్ అప్రమత్తమై విద్యార్థులను శ్రీకాళహస్తి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ విషయం తెలియగానే శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించి సంఘటనపై సమగ్ర వివరాలను తీసుకున్నారు. ఆయన వైద్య అధికారులను సంప్రదించి, బాధిత విద్యార్థులకు అత్యుత్తమ చికిత్సను వెంటనే అందించాలంటూ ఆదేశించారు.

వైద్యులు తక్షణ సూచనలు తీసుకుని విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని, ఈ ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ జరిపి కారణాలను నిర్ధారించాల్సిందిగా వసతిగృహ అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. నిర్లక్ష్యం తేలితే కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు.



ఈ నేపథ్యంలో మీడియాతో మాట్లాడిన ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి వైద్యులు అధికారులు అందించిన సమాచారం ప్రకారం, మొత్తం పదహారు మందిలో కేవలం ఒక విద్యార్థి మాత్రమే తీవ్రమైన లక్షణాలు చూపించగా మిగిలిన 15 మంది విద్యార్థులు నిలకడగా ఉన్నారని తెలిపారు. ఆ విద్యార్థి పరిస్థితిని నిత్యం పర్య వేక్షిస్తున్నామని, అవసరమైన అన్ని వైద్య సేవలు అందిస్తున్నామని పేర్కొన్నారు.

విద్యార్థులతో స్వయంగా ఫోన్ ద్వారా మాట్లాడిన ఎమ్మెల్యే, రేపు వసతి గృహానికి స్వయంగా వచ్చి భోజన నాణ్యత, వసతులపై తనిఖీ చేస్తానని చెప్పారు.

గత రెండు రోజులుగా విజయవాడలో ముఖ్యమంత్రి మరియు మంత్రులతో సమావేశాల్లో పాల్గొన్నా, ఈ ఘటనపై ఎప్పటికప్పుడు సమాచారం తీసుకుంటూ, బాధితుల పట్ల పూర్తి శ్రద్ధ వహిస్తున్నామని ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి తెలిపారు.

విద్యార్థులు ఆరోగ్యం తమకెప్పుడూ ప్రాధాన్యతేనని, ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా అన్ని తగిన చర్యలు తీసుకుంటామని ఆయన హామీ ఇచ్చారు.

## బ్రిటిష్ హై కమిషనర్‌ను కలిసిన చాంబర్ ఆఫ్ కామర్స్ బృందం

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర చాంబర్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ ఫెడరేషన్, తిరుపతి డిస్ట్రిక్ట్ చాంబర్ ఆఫ్ కామర్స్ వారి ఆధ్వర్యములో బ్రిటిష్ డిప్యూటీ హై కమిషనర్ (వాణిజ్య విభాగము) గారెత్ విన్ ఓవెన్ ను మంగళవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయ నను ఘనంగా సత్కరించడం జరిగింది.తిరుపతి పరిసర ప్రాంతములోని ముఖ్యమైన సాఫ్ట్ వేర్ కంపెనీల ప్రతినిధులు, ప్రముఖ వ్యాపారస్తుల ను కలిశారు. ఈ సందర్భంగా బ్రిటిష్ హై కమిషనర్ మాట్లాడుతూ బ్రిటన్ నందు వ్యాపారములు స్థాపించి,అభివృద్ధి చేయవలెనని తెలియజేస్తూ, వ్యాపారస్తులకు ఇవ్వబడినటువంటి అన్నీ రకాల సౌకర్యాలను వివరముగా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో రాయలసీమ జోన్ చైర్మన్, జిల్లా చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు కె.వి.చౌదరి, ముండ్లూరు సూర్య,హొటల్ సింధూరి పార్క్ డైరెక్టర్ శ్రీధర్ బాబు,శశిధర్ బాబు మరియు సిఐఐ రాష్ట్ర మాజీ అధ్యక్షులు విజయ్ గళ్ళ పాల్గొన్నారు.



## యస్వీయూను సందర్శించిన యు.కె డిప్యూటీ హైకమిషనర్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీ వేంకటేశ్వర విశ్వవిద్యాలయాన్ని యునైటెడ్ కింగ్‌డమ్ డిప్యూటీ హైకమిషనర్ విన్ ఓవెన్ మంగళవారం సందర్శించారు.యు.కె,ఆంధ్రప్రదేశ్ మధ్య బలమైన సంబంధాలను పెంపొందించడం ఈ పర్యటన లక్ష్యం. అందులో భాగంగా విద్య,సాంకేతికత మరియు ఆర్థిక అభివృద్ధి రంగాలను పరిశీలిస్తామన్నారు.వారు తన పర్యటన సందర్భంగా ఎస్వీయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య అప్పారావు,రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు,ప్రిన్సిపాల్స్, డీన్స్ వారికి స్వాగతం పలికారు.విద్యావృద్ధి ఆవిష్కరణలకు ప్రయోజనం చేకూర్చడానికి,కృత్రిమ మేధస్సు,జీవ శాస్త్రాలతో సహా వివిధ రంగాలలో యు.కె.యొక్క నైపుణ్యాన్ని ఉపయోగించుకోవడంలో డిప్యూటీ హై కమిషనర్ ఆసక్తిని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారతీయ సంస్థలు,పరిశ్రమలతో బలమైన భాగస్వామ్యాలను నిర్మించడానికి యు.కె.అంకితభావాన్ని పునరుద్ఘాటించారు.ఆంధ్రప్రదేశ్ డైనమిక్ విద్యా దృశ్యాన్ని,అభివృద్ధి చెందుతున్న ఐటి రంగంలో సహకారానికి అపారమైన అవకాశాలను వారు చర్చించారు. పరస్పర ప్రయోజనకరమైన ఫలితాలను ఇచ్చే ,రెండు ప్రాంతాల ఆర్థిక శ్రేయస్సుకు దోహదపడే, ఉమ్మడి పరిశోధన, విద్యా మార్పిడి, వాణిజ్య వెంచర్‌ల కోసం స్పష్టమైన మారాలను అన్వేషించడం తమ లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో వంశీ కృష్ణ రాయలు, లక్ష్మీ పడిలేటి, శ్రీనివాస్ పూర్వ అధ్యక్షులు, నెయిలెట్ తిరుపతి డైరెక్టర్ శశి కుమార్ పాల్గొన్నారు.



## జాతీయ లోక్ అదాలత్‌ను వినియోగించుకోండి

**పుత్తూరు, మేజర్ న్యూస్:** జూలై 5వ తేదీన పుత్తూరు కోర్టు ఆవరణలో నిర్వహించనున్న జాతీయ లోక్ అదాలత్నం కచ్చిదారులు వినియోగించుకోవాలని పుత్తూరు సీనియర్ సివిల్ జడ్జి రాఘవేంద్ర మంగళవారం జరిగిన సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అదాలత్‌లో ఎక్కువ సంఖ్యలో రాజీ ద్వారా క్రిమినల్ కేసులు, అన్ని రకాల సివిల్ కేసులను పరిష్కరించుకోవచ్చని సూచించారు. ఈ సమావేశంలో పుత్తూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి జనకి, అదనపు జూనియర్ సివిల్ జడ్జి కె. రమ్య సాయి, పుత్తూరు సీఐ కె.వి. సురేంద్ర నాయుడు, ఎస్ఐ ఒబులయ్య, ఎస్ఆర్ పురం ఎస్ఐ సుమన్, వేదురుకుప్పం ఎస్ఐ వెంకటసుబ్బయ్య, వడమలపేట ఎస్ఐ ధర్మారెడ్డి, ఎక్సైజ్ ఎస్ఐ అంజాద్ బాషా, కోర్టు కానిస్టేబుళ్లు పాల్గొన్నారు



## తిరుపతి జిల్లా సమగ్ర అభివృద్ధిపై ప్రత్యేక ప్రణాళిక...

### - రానున్న ఐదేళ్లలో దేశంలోనే నెంబర్ వన్ జిల్లాగా తిరుపతి...
### - స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ ప్రొఫెసర్లతో సమావేశమైన తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్:** రానున్న ఐదేళ్లలో తిరుపతిని దేశంలోనే నెంబర్ వన్ జిల్లాగా తీర్చిదిద్దడానికి ప్రత్యేక ప్రణాళికలతో ముందుకు వెళుతున్నామని తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి తెలియజేశారు. తిరుపతి జిల్లా అభివృద్ధిపై విజయవాడలోని స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ విద్యాలయం ప్రొఫెసర్లతో మంగళవారం తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ప్రత్యేకంగా సమావేశమయ్యారు. తుడా చేపడుతున్న ప్రాజెక్టులను, అభివృద్ధి పనులను తెలియజేశారు. భవిష్యత్తులో తిరుపతి జిల్లా వ్యాప్తంగా తుడా చేపట్టదలచిన ప్రాజెక్టులను వివరించారు. తుడాభివృద్ధిలో భాగస్వామ్యం కావాలని విశ్వవిద్యాలయం ప్రొఫెసర్లను కోరారు. ఈ సందర్భంగా వారు స్పందిస్తూ తుడా భివృద్ధిలో తాము భాగస్వామ్యం అవుతామని తుడాకు కావలసిన సహాయ సహకారాలను తమ విద్యాలయం అందిస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తుడా ఛైర్మన్ మాట్లాడుతూ తిరుపతి జిల్లాకు అంతర్జాతీయ విమానాశ్రయం, అంతర్జాతీయ రైల్వేస్టేషన్ లు, జాతీయ రహదారులు, సముద్ర మార్గం కూడా ఉందని వీటిని సద్వినియోగం చేసుకుంటూ జిల్లా సమగ్ర అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తిరుపతి జిల్లా అభివృద్ధికి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని తెలియజేశారు. అంతకు మునుపు విద్యాలయం ప్రొఫెసర్లు తుడా ఛైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని సాధరనంగా ఆహ్వానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఆఫ్ ప్లానింగ్ అండ్ ఆర్కిటెక్చర్ విద్యాలయం ఇన్చార్జి డైరెక్టర్ ప్రొఫెసర్ డాక్టర్ అయోన్,ఆర్కిటెక్చర్ విభాగాధిపతి ప్రొఫెసర్ డాక్టర్ శ్రీనివాస్, ప్రణాళిక విభాగాధిపతి డాక్టర్ ప్రశాంత్ వర్ధన్, అర్బన్ డిజైన్ కోఆర్డినేటర్ డాక్టర్ కార్తీక్, స్కాలర్ సుమంత్ ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాజకీయ లబ్ధి కోసమే జగన్ పరామర్శలు: ఎమ్మెల్యే ఆరణి



**తిరుపతి బ్యూరో, మేజర్న్యూస్:** రాజకీయ లబ్ధి కోసం జగన్మోహన్ రెడ్డి మానవత్వం లేకుండా వ్యవహరిస్తున్నారని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆరోపించారు. అల్లరి మూకల జేజేల కోసం తన కారు కింద పడి కార్యకర్త ప్రాణాలు పోతున్నా పక్కకు లాగి పడేసి సింగయ్య చావుకు జగన్మోహన్ రెడ్డి కారకుడైయ్యారని ఆయన తన కార్యాలయంలో మంగళవారం సాయంత్రం జరిగిన మీడియా సమావేశంలో విమర్శించారు. సింగయ్య కుంటుంబాన్ని పరామర్శించక పోవడంతోపాటు మరో కార్యకర్త గుండెపోటుతో మృతి చెందితే పట్టించుకోని నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని ఆయన అన్నారు. పార్టీ కార్యకర్తల ప్రాణాలకు విలువ ఇవ్వని నాయకుడు జగన్మోహన్ రెడ్డి అని ఆయన విమర్శించారు. పరామర్శకు వెళ్ళే ముందు పోలీసుల సూచనలను జగన్ పక్కన పెట్టి బలప్రదర్శనకు దిగుతుండటంతో కార్యకర్తల ప్రాణాలు పోతున్నాయన్నారు. జగన్మోహన్ రెడ్డి, ఆయన అనుచరుల నుంచి ప్రజలకు భద్రత అవసరమని ఆయన చెప్పారు. ప్రజలకు ఎన్డీఏ కూటమి ప్రభుత్వం భద్రత కల్పిస్తుందని ఆయన తెలిపారు. జగన్మోహన్ రెడ్డి, ఆయన పార్టీ నాయకులు ఇష్టానుసారం వ్యవహరిస్తే తొక్కినారతీస్తామని జనసేన అధ్యక్షులు పవన్ కళ్యాణ్ హెచ్చరించారని ఆయన గుర్తు చేశారు.

### ఉనికి కోసమే కరుణాకర్ రెడ్డి విమర్శలు: ఆరణి

తాను కానీ, ఎన్డీఏ కూటమి నాయకులు కబ్జాలకు, దౌర్జన్యాలకు పాల్పడి ఉంటే మాజీ ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి నిరూపించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు సవాల్ విసిరారు. కేవలం తన ఉనికిని కాపాడుకునేందుకే కరుణాకర్ రెడ్డి టిటిడిపైనా, ఎన్డీఏ కూటమిపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆయన విమర్శించారు. వైన్ షాపులు గత ప్రభుత్వ హయాంలో 24గంటలు ఓపెన్ చేసి నాసిరకం మద్యం అమ్మిన చరిత్ర కరుణాకర్ రెడ్డి మరిచిపోయినా ప్రజలు మరిచి పోలేదని ఆయన అన్నారు. మున్సిపల్ కార్పోరేషన్ పరిపాలన భవనం పెండింగ్ పనుల పూర్తికి చాణిక్య లాడ్జీ స్థలాన్ని అమ్మాలని ఎవరికీ లేదన్నారు. అయితే ప్రభుత్వ నిర్ణయంపై కమిటీ వేసి ఆ కమిటీ సూచన మేరకు నిర్ణయం తీసుకుంటామని చెబితే వైసిపి కార్పోరేటర్లే బల్లలు చరిచి మద్దతు ఇచ్చారని ఆయన చెప్పారు. వైసిపి కార్పోరేటర్లకు తాను వత్తాసు పలక లేదన్నారు. కరుణాకర్ రెడ్డి వైఖరితోనే వైసిపి కార్పోరేటర్లు జనసేన, టిడిపిలోకి వచ్చారని ఆయన తెలిపారు. టౌన్ బ్యాంక్ లో జరిగిన అక్రమాలపై అధికారుల కమిటీ విచారణ చేపట్టిందని, కొందరు డైరక్టర్లు అప్రూవర్స్ గా మారి నిజాలు చెప్పారని ఆయన చెప్పారు. త్వరలోనే బ్యాంక్ డబ్బు దోచుకున్నావాళ్ళు శిక్షను అనుభవిస్తారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో జనసేన నగర అధ్యక్షులు రాజా రెడ్డి, బాబ్జీ, మునస్వామి, ఆకేపాటి సుభాషిణి, అనీల్ రాయల్, హేమకుమార్, వెంకటేష్, జానకిరామ్, పగడాల మురళీ, రాధా తదితరులు పాల్గొన్నారు.

## శ్రీకాళహస్తి బీసీ హాస్టల్ ఫుడ్ పాయిజన్ ఘటనపై ఎంపీ గురుమూర్తి తీవ్ర ఆగ్రహం

**తిరుపతి, రెవెన్యూ, మేజర్న్యూస్:** శ్రీకాళహ స్తిలోని ప్రభుత్వ బాలుర బీసీ హాస్టల్లో కలు షిత ఆహారం కారణంగా పలువురు విద్యార్థు లు అస్వస్థతకు గురైన ఘటనపై ఎంపీ మద్దిల గురుమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో సుమారు 16 మంది విద్యార్థులు అనారోగ్యానికి లోనై శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్కి తరలించబడ్డారు. ఈ విషయం తెలిసిన వెంటనే డిల్లీలో ఉన్న ఎంపీ గురుమూర్తి చరవాణి ద్వారా స్థానిక ప్రజా ప్రతినిధులతో మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వాకబు చేశారు. అనంతరం జిల్లా బీసి సంక్షేమ శాఖ అధికారితో మాట్లాడిన ఎంపీ విద్యార్ధులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఘటనకు దారితీసిన కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలకు అందించే ఆహారం విషయంలో నిర్లక్ష్య ధోరణి సహించారనిదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలసిన భాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ వసతి గృహాలలో ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.



## శ్రీకాళహస్తీశ్వరుడు సేవలో నందీశ్వర్ గౌడ్

**శ్రీకాళహస్తి మేజర్న్యూస్ :** శ్రీ జ్ఞానప్రసూనాంబికా దేవి సమేత శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంనకు కుటుంబ సభ్యులతో శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రానికి పటాన్ చెరువు నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే, బీజేపీ నేత నందీశ్వర్ గౌడ్ కి బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ ఆయనకు ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. స్వామి అమ్మవార్ల దర్శనం చేసుకున్న అనంతరం వారికి శేషవస్త్రం కప్పి వేద ఆశీర్వచనంతో పాటు వాయు లింగేశ్వరుని చిత్రపటం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, అసెంబ్లీ కన్వీనర్ కోలా ఆనంద్, ప్రముఖ పారిశ్రామికవేత్త దామెర హరి, జిల్లా కార్యదర్శి, అసెంబ్లీ పార్టీ కో - కన్వీనర్ మేళాగారం సుబ్రమణ్యం రెడ్డి, చెందు, డిల్లీ, నాని, సిద్ధూ, గిరిధర్ సాయి, రమేష్, ఆలయాధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## ఎమర్జెన్సీకి యాభై ఏళ్ళు



**చిత్తూరు ప్రతినిధి మేజర్న్యూస్:** మన దేశ ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదులను కదిలించిన ఎమర్జెన్సీ కి నేటితో 50 ఏళు ్ళ నిండిపోయిం దని బిజెపి సీనియర్ నాయకులు కొల్లా చిట్టిబాబు తెలిపారు .1975 లో అప్పటి ప్రధానమంత్రి ఇందిరా గాంధీ 21 నెలలపాటు దేశంలో అత్యవసర స్థితిని విధించింది. భారత దేశం పరాయి పాలన నుండి స్వేచ్ఛ స్వతంత్రం లోనికి వచ్చిన తర్వాత మన ప్రజాస్వామ్యానికి ఎమర్జెన్సీ రూపంలో తీవ్రమైన ముప్పు ఎదురయింది. నేటి తరానికి ఇది ఒక చిన్న అంశం మాత్రమే అనిపించవచ్చు. కానీ ఆనాడు జరిగిన పర్యవసానాల గురించి యువతరానికి తప్పక తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పత్రికలపై సెన్సార్షిప్, రాజకీయ నాయకులు సంఘసంస్కర్తలు విద్యార్థులు మహిళల అరెస్టులు, బలవంతపు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు ఇలా ఎన్నో దురాగతాలు 21 నెలల్లో ప్రజలు చవిచూశారు. ఒక స్వార్ధపూరిత నాయకురాలి నిరంకుశ మనస్తత్వం వల్ల భారత దేశపు ప్రజాస్వామ్యానికి తూట్లు పడింది. అందుకే జూన్ 25 వ తేదీని సంవిధాన్ హత్యా దివస్ గా పరిగణిస్తాం.

## తోతాపురి మామిడి రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోంది

### -అన్ని రాంపుల వద్ద విఆర్ఓలను, పోలీస్ కానిస్టేబుల్ లను ఉంచండి
### -ఉద్యానవన, సిరికల్చర్ డైరెక్టర్ డాక్టర్ కే శ్రీనివాసులు

**పాకాల మేజర్న్యూస్:** తోతాపురి మామిడి రైతులకు న్యాయం జరిగేలా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటోందని,తోతాపురి మామిడి రైతులకు ఉద్యానవన మరియు సిరికల్చర్ డైరెక్టర్ కె శ్రీనివాసరావు తెలిపారు. మంగళవారం సాయంత్రం దామల్ చెరువు వద్ద గల పలు రాంపులను ఉద్యానవన మరియు సిరికల్చర్ డైరెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా రాంపుల వద్ద ఉన్న రైతులతో ర్యాంపుదారులు చెల్లిస్తున్న ధరలపై ఆరా తీశారు. రాంపుదారులు రైతులకు టోకన్లను తేదీ వారిగా అందిస్తే బాగుంటుందని, అలా అయితే రైతులు ముందుగా వచ్చి ఇక్కడ నిరక్షించాల్సిన అవసరం ఉండదన్నారు.ప్రస్తుత పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వంతో పాటు రాంపుదారులు కూడా రైతులందరికీ అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. ర్యాంపుదారులు, ఫల్ఫ్ ప్రాసెసింగ్ యజమానులు రైతులకు అన్యాయం జరగకుండా మామిడి కొనుగోలు చేయాలని సూచించారు. ప్రతి రాంపు వద్ద విఆర్వోలను, పోలీస్ కానిస్టేబుల్ లను తప్పనిసరిగా ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. వారు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా రైతులకు తక్కువ ధర చెల్లించకుండా చూడాలన్నారు. ఈ సందర్భంగా ఉద్యానవన మరియు సిరికల్చర్ డైరెక్టర్ మాట్లాడుతూ, ప్రతి చివరి మామిడికాయ వరకు రైతుల వద్ద నుంచి కొనుగోలు చేయడం జరుగుతుందని ఎవరు ఆందోళన చెందాల్సిన పని లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి రైతుకు కేజీకి నాలుగు రూపాయలు చొప్పున సబ్సిడీని అందజేస్తుందని, ఆ మొత్తాలను రైతుల ఖాతాలకు నేరుగా జమ చేస్తుందన్నారు.ఎక్కడ కూడా ప్రభుత్వం ఎకరాల పరిమితి విధించలేదని, రైతుల వద్ద ఎంత పంట ఉంటే అంత పంటను జిల్లాలోని పల్ప్ ఇండస్ట్రీలకు అందించవచ్చని ఆయన తెలిపారు. పాకాల మండలం,రామిరెడ్డి ఇండ్లు గ్రామం, ఉప్పరపల్లి గ్రామపంచాయతీలోని సుప్రీం క్వాలిటీ ఫుడ్స్ ప్రైవేట్ లిమిటెడ్ ను తనిఖీ చేశారు. అక్కడే ఉన్న రైతులతో ఉద్యానవన సిరికల్చర్ డైరెక్టర్ పల్ప్ ఇండస్ట్రీలవారు రైతుల వద్దనుండి మామిడికాయలను ఏ ధరకు కొంటున్నారో సదరు వివరాలపై ఆరా తీశారు. ముందుగా వచ్చిన వారికి ముందుగా టోకెన్ జారీ చేయాలని, అలాగే వారి పేరు, వారి ఊరు,వారి ఫోన్ నెంబర్ తదితర వివరాలను రిజిస్టర్లలో నమోదు చేయాలన్నారు. ఎక్కడ కూడా డూప్లికేషన్ లేకుండా చూడాలని ఉద్యాన వన సిబ్బందిని ఆదేశించారు. అక్కడే ఉన్న ఉద్యాన వన శాఖ వారు కంప్యూటర్లో నమోదు చేసిన రైతుల వివరాలను ఉద్యానవన సిరికల్చర్ డైరెక్టర్ డాక్టర్ కే శ్రీనివాసులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవిన్యూ డివిజనల్ అధికారి రామ్మోహన్, జిల్లా ఉద్యాన శాఖ అధికారి దశరథరామి రెడ్డి, వ్యవసాయ శాఖ అధికారి ప్రసాద్, డి ఎం ఐ ఓ సతీష్, మార్కెటింగ్ శాఖ అధికారి సురేంద్ర, పాకాల తహసిల్దార్ సంతోష్ సాయి, హార్టికల్చర్ అధికారి శైలజ, రైతులు తదితరులు పాల్గొన్నారు.



# వ్యవసాయ డిప్లొమా కోర్సు ప్రవేశాలకు ఈ నెల 30వరకు గడువు పొడిగింపు

**తిరుపతి ఎడ్యుకేషన్,మేజర్‌న్యూస్:** ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిధిలో 2025-26 విద్యాసంవత్సరానికి అగ్రికల్చర్ పాలిటెక్నిక్ లో ప్రవేశాలు పొందేందుకు దరఖాస్తు గడుపు ఈనెల 30 వరకు పొడిగించినట్లు స్థానిక కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్: వి.సుమతి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.అగ్రికల్చర్ పాలిటెక్నిక్ లో ప్రవేశాలు పొందేందుకు మేలో విశ్వవిద్యాలయం ప్రకటన జారీ చేసిందన్నారు.ఈ నెల 16తో ప్రవేశాల గడువు ముగిసిందని,విద్యార్థుల సౌకర్యార్థం నెలాఖరు వరకు గడువు పెంచినట్లు వివరించారు.అగ్రికల్చర్, ఆర్గానిక్,సీడ్ టెక్నాలజీ మరియు అగ్రి ఇంజనీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలు పొందేందుకు విద్యార్థులు విశ్వవిద్యాలయం వెబ్ సైట్ లో దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఈ డిప్లొమా కోర్సుల్లో చేరడానికి ఎలాంటి ప్రవేశ పరీక్ష ఉండదని,పదోతరగతిలో పొందిన మార్కుల ఆధారంగా సీట్లు కేటాయిస్తారని తెలిపారు.

# నేడు "ట్యాలి ప్రైమ్"పై వర్క్ షాప్

**తిరుపతి ఎడ్యుకేషన్, మేజర్‌న్యూస్:** శ్రీ పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం డిపార్ట్మెంట్ అఫ్ బిజినెస్ మానేజ్మెంట్ ప్రొఫెసర్ బి.విజయ లక్ష్మి ఆధ్వర్యంలో "ట్యాలి ప్రైమ్" అనే అంశంపై ఒకరోజు వర్క్‌షాప్ ను 25వ తేదీ బుధవారం వర్సిటీలోని సావేరి సెమినార్ హాల్ నందు విర్వహించనున్నారు.దీనికి సంబంధించిన పోస్టర్‌ను వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.ఉమ,రిజిస్ట్రార్ ప్రొఫెసర్ యన్.రజని,రుస కో- ఆర్డినేటర్,డీన్ స్కూల్ అఫ్ సోషల్ సైన్సెస్ ప్రొఫెసర్ సి.వాణి,ఎంబిఏ విభాగాధిపతి ప్రొఫెసర్ జె.కాత్యాయని,సదస్సు ఆర్గనైజర్ ప్రొఫెషర్ బి.విజయలక్ష్మి మంగళవారం ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొనడం జరిగింది.రుస ఆచార్య నాగార్జున యూనివర్సిటీ 2.0 శాంక్షన్ చేసిన ప్రాజెక్ట్ లో భాగంగా దీనిని నిర్వహించనున్నారు.

# రెండో విడత ఐటిఐ ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

**శాంతిపురం మేజర్‌న్యూస్:** ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో రెండవ దఫా అడ్మిషన్ల కొరకు ఐటిఐ.ఎపి.జిఓవి.ఇన్ ఆన్లైన్ ద్వారా లేదా మీసేవ కేంద్రాల్లో విద్యార్థులు దరఖాస్తు చేసుకునే విధానం ప్రారంభం అయిందని శాంతిపురం ప్రభుత్వ ఐటిఐ కళాశాల ప్రిన్సిపాల్ ఐ.శేషారెడ్డి మంగళవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ కళాశాలలో ప్రవేశాల కొరకు ఆసక్తిగల విద్యార్థులుజూలై 15వ తేదీ లోపు తప్పనిసరిగా దరఖాస్తు



చేసుకోవాలన్నారు.అలాగే దరఖాస్తు చేసుకున్న విద్యార్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లను జూలై 17వ తేదీ తేదీలోపు శాంతిపురం ప్రభుత్వ ఐటిఐ కళాశాల నందు అప్లికేషన్ వెరిఫికేషన్ చేయించుకోవాలన్నారు.వెరిఫికేషన్ పూర్తి చేసుకున్న అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో కళాశాల నందు జూలై 21వ తేదీ ఉదయం 9 గంటలకు హాజరైన విద్యార్థులకు మెరిట్ ఆధారంగా ఆన్లైన్ ఆధారంగా అడ్మిషన్లు మంజూరు చేయబడుతుందన్నారు.కావున విద్యార్థులు తమ దరఖాస్తులను సకాలంలో పూర్తి చేసి,అవసరమైన పత్రాలతో శాంతిపురం ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో హాజరుకావాలని కోరారు.

# జూలై 6న ఎస్వీయూలో జాబ్ మేళా



**తిరుపతి ఎడ్యుకేషన్, మేజిన్‌న్యూస్:** స్థానిక శ్రీవేంకటే శ్వర విశ్వవిద్యాలయంలోని స్టూడెంట్స్ వెల్ఫేర్ అండ్ కల్చరల్ అఫైర్స్ విభాగం ఆధ్వర్యంలో జూలై 6వ తేదీ ఎం.ఆర్.ఎఫ్. సంస్థ జాబ్‌మేళా కార్యక్రమం నిర్వహించను న్నారు. ఈ మేరకు మంగళవారం ఉద్యోగ మేళాకు సంబంధించిన బ్రోచర్‌ను విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య అప్పారావు,రిజిస్ట్రార్ ఆచార్య భూపతి నాయుడు, డైరెక్టర్ ఆచార్య మురళీధర్,కో-ఆర్డినేటర్ పత్తిపాటి వివేక్ ఆవిష్కరించారు. ఎస్వీయూలో నిర్వహిస్తున్న జాబ్ మేళా నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడానికేనని వారు చెప్పారు.డిప్లొమా,ఏదైనా డిగ్రీ చదివిన విద్యార్థులు అందరూ ఈ ఇంటర్వ్యూకు హాజరుకావచ్చని,కేవలం అబ్బాయిలే అర్హులని ఎ.ఆర్.ఎఫ్ ప్రతినిధి ఆర్. వెంకటరామన్ తెలిపారు. ఏ విద్యార్థి అయినా ప్రతిభ చూపి ఉద్యోగం పొందే అవకాశాన్ని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవచ్చని,ఉపాధిని పొందాలని విశ్వవిద్యాలయ అధికారులు అన్నారు.

# కుప్పం సెంట్రల్ పార్క్ అభివృద్ధికి ప్రజాభిప్రాయ సేకరణ

**కుప్పం,మేజర్ న్యూస్:** కుప్పం పట్టణంలోని సెంట్రల్ పార్క్ అభివృద్ధి కొరకు ప్రజాభిప్రాయ సేకరణను కుప్పం మున్సిపల్ పార్కులోని కమ్యూనిటీ హాల్ నందు గురువారం సాయంత్రం 4 గంటల నుండి 6 గంటల వరకు పట్టణ ప్రజలు, ప్రజా ప్రతినిధులు అభిప్రాయాలను సేకరించినట్లు కడ ప్రాజెక్ట్ డైరెక్టర్ వికాస్ మరమ్మత్ ఒక ప్రకటనలో తెలిపారు. మన కలల



కుప్పం పార్క్ రూపుదిద్దడంలో భాగస్వాములు అయి కుప్పం పార్కును ఆకర్షణీయంగా మార్చేందుకు, ఆరోగ్యకరమైన జీవనశైలిని పెంపొందించేందుకు కుప్పం పార్క్ అభివృద్ధి ప్రణాళికను రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావునా కుప్పం పట్టణ ప్రజలు, ప్రముకులు, ప్రజాప్రతినిధులు ఈ ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొని వారి వారి విలువైన సలహాలు సూచనలు ఇవ్వాలని మున్సిపల్ పార్టీ అధ్యక్షులు రాజ్ కుమార్ కోరారు.

# సాఫ్ట్ వేర్ ఉద్యోగి ని బురిడీ కొట్టించిన సైబర్ నేరగాళ్లు

## - ఉద్యోగి ని అకౌంట్ నుండి రూ. 2,18,000 కాజేసిన నేరగాళ్లు

### - పోలీసులను ఆశ్రయించిన బాధితురాలు

**తిరుపతి క్రైమ్ మేజర్ న్యూస్:** తిరుపతి జిల్లా సైబర్ పోలీసులు ప్రజలకు ఎంత అవగాహన కల్పించినప్పటికీ ప్రజలు మాత్రం సైబర్ నెరగాళ్లు చెప్పే మాటలకు మోసపోయి లక్షలాది రూపాయలు పోగొట్టుకొని పోలీస్ స్టేషన్లను ఆశ్రయిస్తున్న బాధితుల సంఖ్య రోజురోజుకు పెరుగుతూనే ఉంది. వివరాల్లోకి వెళితే... తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎంకే నాయుడు కాలనీకి చెందిన ఒక యువతి బెంగళూరులోని సాఫ్ట్వేర్ కంపెనీలో ఉద్యోగం చేస్తోంది. ఆ యువతి కొద్ది రోజులుగా ఇంటి దగ్గరే ఉంటూ వర్క్ ఫ్రం హోం విధులు నిర్వహిస్తోంది. ఈ నేపథ్యంలో ఈనెల 17వ తేదీన ఒక గుర్తు తెలియని ఫోన్ నెంబర్ నుండి ఆ యువతి వాట్సప్ కు మెసేజ్ వచ్చింది. పార్ట్ టైం జాబ్ కొరకు మీరు పంపిన మెసేజ్ లింకులు షేర్ చేసి రేటింగ్ ఇస్తే మీకు డబ్బులు పంపిస్తామంటూ మెసేజ్ లో తెలియజేశారు. ఆ యువతి డబ్బులు వస్తాయని ఆశతో నిందితులు పంపిన లింకు ఓపెన్ చేసి సైబర్ నెరగాళ్లు పంపిన అకౌంట్లకు 2,18,000 మూడు అకౌంట్లకు పంపారు. తిరిగి ఆ అమౌంటు యువతి ఖాతాకు చేరాలంటే మరో రెండు లక్షలు అకౌంట్లో వేయాలని సైబర్ నేరగాళ్లు కోరారు. తాను మోసపోయానని గ్రహించిన సాఫ్ట్వేర్ ఉద్యోగిని తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ సిఐ చిన్న గోవిందను ఆశ్రయించారు. బాధితురాలు ఫిర్యాదు మేరకు సిఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.



# రోడ్డుపైన వంట చేస్తూ మున్సిపల్ కార్మికుల నిరసన

**పుంగనూరు మేజర్‌న్యూస్:** పట్టణంలోని మున్సిపల్ కా ర్యాలయం ఎదుట మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులు రో డ్డుపైన వంట వార్పు చేస్తూ 11వ రోజు అయినా మంగళ వారం నిరసన కార్యక్రమాన్ని తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్మికుల సంఘం సభ్యులు మాట్లాడుతూ మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికులకు హెచ్ ఆర్ సంక్షేమ పథకాలు కారుణ్య నియామకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు.

# మత్తుమందుకు యువత బలి కాకూడదు

**పుత్తూరు, మేజర్‌న్యూస్:** యువతి యువకులు బానిసలై వారి జీవితాలని బలి తీసుకోకూడదని డాక్టర్ సుభాషిని తెలిపారు. మంగళవారం పుత్తూరు



మున్సిపాలిటీ గోవిందపాలెం లోని శ్రీవిద్యా డిగ్రీ కళాశాలలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్, పుత్తూరు వారి ఆధ్వర్యంలో మారకద్రవ్యాల వినియోగ వ్యతిరేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కె.సుభాషిని పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గంజాయి లేదా డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే చెడు పరిణామాలు గురించి తెలియజేస్తూ ఆల్కహాల్, కోకోయిన్, గంజాయి లేదా డ్రగ్స్ వంటి పదార్థాలను సేవించినప్పుడు టోపమైన్ అనే ఫీల్ గుడ్ హార్మోన్ విడుదల కావడం వల్ల యువత మత్తులో ఆనందాన్ని పొందుతూ దీనిని వ్యసనంగా మార్చుకుంటున్నారని, డ్రగ్స్ వినియోగం వల్ల చేతులు కాళ్లు వనకడం, మాట తడబడడం, కళ్ళ కింద నల్లని చారలు ఏర్పడి వయసు మీరినట్లు కనబడు తారని, డ్రగ్స్ కు అలవాటు పడినవారు కోపంగా దురుసుగా ప్రవర్తించడం, మానసిక ఒత్తిడితో ప్రమాదాలకు లోను కావడం జరుగుతుందని, డ్రగ్స్ తీసుకోవడం వల్ల నరాలలో ఒత్తిడి పెరిగి గుండె వేగం పెరగడం వల్ల గుండెపోటు వచ్చే ప్రమాదం ఉంటుందని తెలియజేశారు. సర్కిల్ ఇన్స్పెక్టర్ బి. మురళి మోహన్ మాట్లాడుతూ ఒకసారి డ్రగ్స్ అలవాటు పడితే జీవన శైలి మారిపోయి తమ బాధ్యతలను మరిచిపోతారని గంజాయిని సిగరెట్ల ద్వారా, చాక్లెట్ రూపంలో కూల్ డ్రింక్స్ తో కలిపి తీసుకుంటున్నారనీ డ్రగ్స్ కోసం దొంగతనాలు చేస్తూ అమూల్యమైన వారి జీవితాన్ని పాడు చేసుకుంటున్నారని, యువత డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే అసాధారణ మార్పులను తల్లిదండ్రులు గుర్తించి డి అడిక్షన్ సెంటర్లను సంప్రదించి కౌన్సిలింగ్ ఇప్పించడం వలన వలన ఈ సమస్యను నివారించవచ్చని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎస్సై అంజాద్ బాషా, సిబ్బంది, కళాశాల చైర్మన్ డాక్టర్ ఉమామహేశ్వర్, ప్రిన్సిపాల్ మాణిక్యం, అధ్యాపకులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ ఘన సన్మానం

**నాయుడుపేట, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా తిరుపతి జిల్లా నాయుడుపేట మాజీ సర్పంచ్ గూడూరు ప్రభావతమ్మ,పార్టీ యువ నాయకులు గూడూరు సుధీర్ రెడ్డి,తెలుగు యువత జిల్లా ఉపాధ్యక్షులు అవధానం సుధీర్ నీ మాజీ సర్పంచ్ ప్రభావతమ్మ నివాసంలో మంగళవారం శాలువాలతో పేల్లకూరు మండల టిడిపి నేతలు ఘన సన్మానం చేపట్టారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దివంగత నేత మాజీ టిడిపి సీనియర్ నాయకులు గూడూరు రఘునాథరెడ్డి, మల్లెమాల రాఘవరెడ్డి కుటుంబ సభ్యులు పేల్లకూరు మండలంలో తెలుగుదేశం పార్టీకి అండగా ఉండడం జరిగిందన్నారు.రాబోయే రోజుల్లో స్థానిక సంస్థల ఎన్నికలకు ఈ యొక్క కూటమి నేతల ఏకమై మళ్లీ తెలుగుదేశం పార్టీని గెలిపించుకోవాలని వారు సూచించారు.ఈ కార్యక్రమంలో పెళ్లకూరు మండల పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య,స్వర్ణముఖి ఆయకట్ట చైర్మన్ ప్రసాద నాయుడు,పునబాక పోలయ్య, వెంకటేశ్వర్లు,నెలవల ప్రసాద్,సిద్ధల నాయుడు,రాము,పరశురాం, మాధవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# విద్యుత్ బస్సుల నిర్వహణపై శిక్షణ

**తిరుపతి (ఆర్టీసీ) మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం త్వరలో రాష్ట్ర వ్యాప్తంగా ప్రవేశపెట్టబోయే 750 విద్యుత్ బస్సులకు సంబంధించి వివిధ జిల్లా డిపో మేనేజర్లు వారి అసిస్టెంట్ ఇంజనీర్లు అలాగే మెకానిక్ ఎలక్ట్రికల్ సిబ్బందికి హైదరాబాద్ కు చెందిన విఎన్ఆర్ విజ్ఞాన జ్యోతి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ సిబ్బందిచే శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా ఆయా డిపో మేనేజర్లు అలాగే సంబంధిత సిబ్బందికి ప్రస్తుతం ఎలక్ట్రిక్ బస్సుల నిర్వహణ మరియు ఆపరేషన్ కు సంబంధించిన విషయాలపై సంపూర్ణ అవగాహన కోసం క్షేత్రస్థాయి అనుభవాలను అదేవిధంగా పరిశీలనలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా తెలియజేశారు. త్వరలో రాబోవు 750 ఎలక్ట్రిక్ బస్సులు ఆపరేషన్ కోసం అన్ని డిపోల నందు ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించడానికి తగు నైపుణ్యాలను వారికి ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విఎన్ఆర్ విజ్ఞానజ్యోతి ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు ఇండస్ట్రియల్ ఇన్స్టిట్యూట్ ట్రైనింగ్ ఆఫీసర్ అండ్ ఫార్మర్ ఈడి (ఆర్టీసీ) అన్సారి, ఆటోమొబైల్ ఇంజనీరింగ్ హెచ్ఓడి అంజన్,ఆర్టీసీ కేంద్ర కార్యాలయ ముఖ్య అధికారి గద్దె నాగేశ్వరరావు సీఎంఈ(ఎం), డిప్యూటీ సీఎంఈ(సిఅండ్ బి) మధు, ఆర్టీసీ తిరుపతి జిల్లా అధికారులు డిపిటిఓ కె.వెంకట్రావు, డిప్యూటీ సీఎంఇ బాలాజీ, డిప్యూటీ సిటిఎం విశ్వనాథ్, వివిధ జిల్లాల డిపో మేనేజర్లు పాల్గొన్నారు.



# విద్యార్థులు ఫుడ్ పాయిజన్‌కు కారణమైన హాస్టల్ వార్డెన్ ను సస్పెండ్ చేయాలి

**శ్రీకాళహస్తి అర్బన్ మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి పట్టణం బీసీ బాలుర హాస్టల్ విద్యార్థులు ఫుడ్ పాయిజన్ కు గురి కావడం జరిగింది. ఈ ఈ సందర్భంగా అన్ని పార్టీలు. సంఘాలు ప్రతినిధులు విద్యార్థులు ఆరోగ్య పరిస్థితులను తెలుసుకు



న్నారు. శ్రీకాళహస్తి పట్టణం ఏరియా ఆసుపత్రికి వెళ్లి విద్యార్థుల యోగక్షేమాలు తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుంటున్న ఏఐవైఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి కత్తి రవి. పిడిఎస్యు రాష్ట్ర సహాయ కార్యదర్శి జాకీర్ ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ముని చందు లు మాట్లాడుతూ శ్రీకాళహస్తి పట్టణం బీసీ బాలుర వసతి గృహం సంస్కృత పాఠశాలలో విద్యార్థులు 65 మంది పైబడి హాస్టల్లో చదువు కుంటున్నారు. ఇన్చార్జిగా ఉన్న హాస్టల్ వార్డెన్ మంగళవారం మెనూ ప్రకారం పెట్ట వలసిన ఇడ్లీ పిండిను శుక్రవారం రోజు నాడు ఆడించుకొని హాస్టల్లో నిల్వ ఉంచారు. వెంటనే హాస్టల్ వార్డును సస్పెండ్ చేసి విద్యార్థులు భవిష్యత్తును కాపాడాలని విద్యార్థి యువజన సంఘాలు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో జిల్లా వ్యాప్తంగా విద్యార్థు లను తల్లిదండ్రుల సమీకరించి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని ఆరోపించారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ముని చందు శివ సాహిత్ నాయకులు సమీరా పాల్గొన్నారు.

# వైకాపా బీసీ సెల్ జనరల్ సెక్రటరీగా వెంకటేష్

**- అభినందిన మాజీ డిప్యూటీ సీఎం**



**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** వైకాపా బీసీ సెల్ జనరల్ సెక్రెటరీగా వెదురుకుప్పం మండలం మొండి వెంగనపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ ను నియమించారు. వెంకటేష్ వైకాపా పార్టీలో చురుగ్గా పనిచేస్తూ పార్టీ కార్యక్రమాల్లో పాల్గొనడం పట్ల ఆయనకు పార్టీలో సముచిత స్థానం కల్పిస్తూ బీసీ సెల్ జనరల్ సెక్రెటరీగా నియమించడం జరిగింది. నియామకం పట్ల పలువురు వెంకటేష్‌ను అభినందించారు. తనకు బీసీ సెల్ జనరల్ సెక్రెటరీగా నియమించడానికి ప్రధాన కారకులైన రాష్ట్ర మాజీ ఉప ముఖ్యమంత్రి కే నారాయణ స్వామికి ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. తనకిచ్చిన పదవిని కాపాడుకుంటూ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి అయినట్లు వెంకటేష్ తెలిపారు.. బీసీ సెల్ జనరల్ సెక్రెటరీగా నియమితులైన వెంకటేష్ ను మాజీ డిప్యూటీ సీఎం అభినందించారు.

# నేడు మండల సాధారణ సర్వసభ్య సమావేశం

**తడ, మేజర్‌న్యూస్:** మండల ప్రజా పరిషత్ 16వ సాధారణ సర్వసభ్య సమావేశం మండల కార్యాలయం నందు బుధవారం నిర్వహించినట్లు ఎంపీడీవో శేఖర్ నాయక్ తెలిపారు. ఈ కార్యక్రమానికి, జిల్లా స్థాయి నాయకులు, మండలంలోని అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు మరియు ప్రజా ప్రతినిధులు తప్పకుండా పాల్గొని సమావేశాన్ని జయప్రదం చేయవలసిందిగా ఎంపీడీవో కోరారు.

# చిన్నారుల కోసం ఆటవస్తువులు వితరణ...



సూళ్లూరుపేట: మేజర్, న్యూస్. తిరుపతి జిల్లా

సూళ్లూరుపేట కు చెందిన మన్నెముద్దు పద్మజ - శ్రీనివాసులు దంపతులు 35 వ పెళ్లి రోజు ను పురస్కరించుకొని మంగళవారం స్థానిక సరస్వతి శిశు మందిర్ లోని చిన్నారుల కోసం ఆట వస్తువులను బహుకరించారు,ముందుగా చిన్నారుల నడుమ యం.యం. శ్రీనివాసులు దంపతులు వివాహ వార్షికోత్సవ కేకును కట్ చేసి విద్యార్థుల అందరికి తినిపించారు, అనంతరం చిన్నారుల ఆట వస్తువులను స్కూల్ సిబ్బంది కి అందజేశారు, ఈ సందర్భంగా సరస్వతి శిశుమందిర్ మాతాజీలు సులోచన,అరుణ,సువర్చల కలిసి దంపతులను సన్మానించి సత్కరించారు, సుమారు 25 వేల రూపాయలు విలువ చేసే జారుడు బల్ల,సైకిల్,చిన్న స్విమ్మింగ్ పూల్, ఊయల తదితర ఆట వస్తువులు అందించడం జరిగింది,.ఈ కార్యక్రమం లో ఆంధ్రప్రదేశ్ దేవాంగ అభ్యుదయ సేవా సంఘం కన్వీనర్ గుత్తి త్యాగరాజు, ,.ఆచార్య భరద్వాజ సేవా సంస్థ అధ్యక్షులు మన్నెముద్దు చంద్రబాబు, నాప కుమారస్వామి,పిచ్చిక సూరిబాబు తో పాటు బండారు శారద,బెజవాడ విజయమ్మ, బుద్ధి విజయలక్ష్మి,కాశం శెట్టి నిర్మల, కుమారి,శిరీష,సాయి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పాము కాటుతో వ్యక్తికి అస్వస్థత



**పుంగనూరు మేజర్ న్యూస్:** మండలం లోని కొత్తూరు గ్రామానికి చెందిన రాఘవ(50)తన వ్యవసాయ పొలంలో మంగళవారం మధ్యాహ్నం టమోటా పంటకు తెగుళ్ల నివారణ మందు పిచికారి చేస్తున్న క్రమంలో విష పాము కాటేయడంతో తీవ్ర అస్వస్థతకు గురయ్యాడు వెంటనే గమనించిన కుటుంబ సభ్యులు రాఘవను పుంగనూరు ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు.

# పలువురి మృతికి సంతాపంతెలిపిన ఎమ్మెల్యే అమర్నాథ్ రెడ్డి



**పలమనేరు మేజర్ న్యూస్:** పలమనేరు పట్టణానికి చెందిన సి.ఎం.సీ మిల్ యజమాని అన్నయ్య శెట్టి సోమవారం సాయంత్రం మృతి చెందారు. దీంతో విషయం తెలుసుకున్న పలమనేరు శాసన సభ్యులు అమరనాథ రెడ్డి టీడీపీ నాయకులతో కలసి వెళ్లి ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారి కుటుంబీకులను పరామర్శించి తన సానుభూతిని వ్యక్తపరిచారు. అదేవిధంగా వీ.కోట మం డలం ఎస్. బండపల్లికి చెందిన లేట్.రామ్మూర్తి నాయుడు భార్య అనిత మృతి చెందడంతో ఆమె భౌతిక కాయనికి పూల మాలలు వేసి నివాళు లు అర్పించారు. వారి కుటుంబీలను పరామర్శిం చారు. ఈ సంతాప కార్యక్రమంలో నాయకులు, జడ్పిటిసి మల్లికా రంగనాథం, రంగనాధ్, కిషోర్ గౌడ్, రాంబాబు,బిఆర్సి కుమార్, ఖాజా, మాభాషా, సిఎంసి హరి, తదితరులున్నారు.

# శివాజీ మహారాజ్ శోభయాత్ర

**పుంగనూరు మేజర్ న్యూస్:** హిందూ సామ్రాజ దినోత్సవాన్ని పురస్కరించుకొని హిందూ జాగరణ సమితి ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీ ఆదివారం శివాజీ మహారాజ్ శోభాయాత్రర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు ఆ కమిటీ సభ్యులు తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్క హిందువు పాల్గొని జయప్రదం చేయాలని వారుకోరారు.

# ఇరువర్గాలు ఘర్షణ.. ఇద్దరికి తీవ్ర రక్త గాయాలు

**- బోయకొండ కెళ్ళి మొక్కు తీర్చుకొని.. ఇంట్లోకి జొరబడి దాడులు**

**వి.కోట మేజర్ న్యూస్ :** వి.కోట ఇరువర్గాల దాడిలో ఇద్దరికీ తీవ్ర రక్త గాయాలైన సంఘటన మండలంలో మంగళవారం సాయంత్రం చోటు చేసుకున్నది.స్థానికులు కథనం మేరకు వివరాలు మండల పరిధిలోని చింతమాకుల పల్లి గ్రామపంచాయతీ కాంచమాట్లపల్లి గ్రామానికి చెందిన వెంకటేష్ కుమారుడు నాగరాజు, అదే గ్రామానికి చెందిన లక్ష్మీపతి మధ్యన పాత కక్షలు కొనసాగుతున్నాయి.ఈ నేపథ్యంలో వీకోట పట్టణంలోని గంగమ్మ గుడి వీధికి చెందిన జడమని కుమారుడు అశోక్, బెంగళూరు నగరంలో బిల్డర్‌గా కొనసాగుతున్నాడు. లక్ష్మీపతి, గంగులప్ప లకు తన చరవాణి ద్వారా బోయకొండకు వచ్చిన అశోక్ ను గ్రామానికి పిలవడంతో గ్రామానికి చెందిన గంగులప్ప,గణేష్,లక్ష్మీపతి, కుమార్,సుధాకర్ వీరితోపాటు మరో ఇద్దరు బెంగళూరుకు చెందిన వారు నాగరాజు ఇంట్లోకి జొరబడి కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో నాగరాజు తలకు రక్త గాయాలైనవి. ప్రతి దాడిలో గంగమ్మ గుడి వీధికి చెందిన అశోక్ కు కూడా తలకు బలమైన రక్త గాయాలైనాయి. ప్రథమ చికిత్స అనంతరం కుప్పం పి ఎస్ కు మెరుగైన వైద్యం కోసం అశోకున్ తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.







# ఇంజనీరింగ్ అసిస్టెంట్ల పని భారంపై ఆవేదన

**ఏర్పేడు మేజర్‌న్యూస్:** మండలంలో విధులు నిర్వహిస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, రేషన లైజేషన్ ద్వారా అధిక పనిభారం, ప్రమోషన్ ఛానల్స్ లేకపోవడం, బదిలీలపై స్పష్టత లేకపోవడంపై మండల పరిషత్ అభివృద్ధి అధికారి డా. జి. సౌభాగ్యంకి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు ఒకే వ్యక్తి ద్వారా రెండు లేదా మూడు సచివాల యాలు పనులు చేయడం అన్యాయమనీ, ఇది ఆర్టికల్ 14కు వ్యతిరేకం అని అభిప్రాయ పడ్డారు. ఈ కార్యక్రమంలో ఏర్పేడు మండల ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# గ్రామ వార్డుసచివాలయ ఉద్యోగుల బదిలీల ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి



**తడ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని గ్రామ వార్డు సచివాలయ ఉద్యోగుల బదిలీలు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని సచివాలయ ఉద్యోగులు మంగళ వారం తాసిల్దార్ ఎం శరత్ బాబు కు, ఎంపీడీవో శేఖర్ నాయక్ కు వినత పత్రాన్ని సమర్పించారు.

ఈ బదిలీల ప్రక్రియ సచివాలయ ఉద్యోగులు పదోన్నతులు జాబ్ చార్ట్ అమలు సీనియార్టీ ప్రకారం బదిలీలు పారదర్శకంగా నిర్వహించాలని అదేవిధంగా గ్రామ వార్డు సచివాలయ అన్ని శాఖల ఉద్యోగులకు ప్రమోషన్ ఛానల్ కల్పించి స్పష్టమైన జాబ్ చార్ట్ ఇచ్చి సర్వీస్ రూల్స్ అమలు చేసి తర్వాత మాత్రమే బదిలీల ప్రక్రియ జరపాలని ఏ ఒక్క అభ్యర్థికి నష్టం జరగకుండా చూడాలని సచివాలయ ఉద్యోగులకు రావలసిన నోటిఫికేషన్ ఇంక్రిమెంట్ , పెండింగ్ అరియర్స్ వెంటనే విడుదల చేయాలని నోషనల్ ఇంక్రిమెంట్స్ కొరకు తక్షణమే ఒక కమిటీని ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు అదేవిధంగా రేషన లైజెషన్ ప్రక్రియ ద్వారా ఏర్పడిన మిగులు సిబ్బందిని ప్రభుత్వం ఏ విధముగా వినియోగించుకుంటుంది అనే విషయంపై స్పష్టత ఇవ్వాలని అలాగే బదిలీ ప్రక్రియలో ఉద్యోగులు సొంత మండలాల్లో పనిచేసుకునేందుకు అవకాశం కల్పించాలని ఉన్నత అధికారులు దృష్టికి తీసుకెళ్లి మీ వంతు సహకారం అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో తడ మండల పరిధిలోని అన్ని సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఫేక్ స్టిక్కర్లపై స్పెషల్ డ్రైవ్



**బంగారుపాళ్యం మేజర్‌న్యూస్:** బంగారుపాళ్యంలో మంగళవారం సీఐ కత్తి శ్రీనివాస్ ఆధ్వర్యంలో వాహనా లకు ఫేక్ స్టిక్కర్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వ హించారు. కార్లు, ద్విచక్ర వాహనా లపై పోలీస్,ఆర్మీ,ప్రెస్ అని ఫేక్ స్టిక్కర్లను అతికించుకొని తిరుగుతున్న వాహనదారులపై కఠిన చర్యలు తీసుకున్నారు.ఫేక్ అని తెలిసిన వాహనాల స్టిక్కర్లను తానే స్వయంగా తొలగించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఫేక్ స్టిక్కర్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించినట్లు తెలిపారు. తప్పుడు అని నిర్ధారించిన తర్వాత 200 రూపాయల జరిమానా విధించడం జరిగింది.

# విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ



**కుప్పం, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం విద్యాభివృద్ధికి విశేష కృషి చేస్తుందని రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్య దర్శి చెక్కునత్తం మణి తెలి పారు. మండలంలోని చెక్కున త్తం పంచాయతీ కనమపచర్లపల్లి ఎంపీపీ పాఠశాలలో రాష్ట్ర ముఖ్య మంత్రి చంద్రబాబునాయుడు, విద్యా శాఖ మంత్రి లోకేష్ ఆశీస్సులతో విద్యార్థి మిత్ర కిట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో రాష్ట్ర తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, యూనిట్ ఇంచార్జి కనకరాజు, పార్టీ అధ్యక్షులు బీరప్ప, పోస్టుమాన్ తిమ్మప్ప, దేవేంద్ర, శరవణ, వెంకటేష్ పాల్గొన్నారు.

# జ్యూస్ ఫ్యాక్టరీలో అక్రమాలు అరికట్టాలని జాయింట్ కలెక్టర్‌కు వినతి



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండలంలోని అన్నూరు ఏబిసి జ్యూస్ ఫ్యాక్టరీ యాజమాన్యం కొంతమంది బ్రోకర్లతో కలిసి అక్రమంగా దొడ్డి దారిన వేల రూపాయలకి టోకెన్లను అమ్ముకుంటూ , నిజమైన రైతులకు కాకుండా కొంతమంది బ్రోకర్ల ద్వారా పుత్తూరు మ్యాంగో యాడ్ నుంచి అక్రమంగా మామిడిని దిగుమతి చేసుకుంటూ నిజమైన మామిడి రైతులకు చేస్తున్నటువంటి అన్యాయం గురించి, చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ విద్యాధరి కలిసి కాంగ్రెస్ పార్టీ గంగాధర్ నెల్లూరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకుడు రమేష్ అన్నారు. జ్యూస్ ఫ్యాక్టరీలో జరుగుతున్న అక్రమాలపై జాయింట్ కలెక్టర్ వెంటనే స్పందించి యాజమాన్యం మీద తగు చర్యలు తీసుకుని, ఇటువంటి అక్రమాలు పునరావృతం కాకుండా ప్రభుత్వ అధికారులను ఫ్యాక్టరీ వద్ద నియమించి సక్రమ మార్గంలో టోకెన్ల పద్ధతిని అమలు చేసి ప్రతి రైతుకి మేలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటానని హామీ ఇవ్వడం జరిగినది. కావున జాయింట్ కలెక్టర్‌కి కాంగ్రెస్ పార్టీ తరఫున మరియు మామిడి రైతులు తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శివ, బాబు రాజు, యుగంధర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విడుదల చేసిన జీఓ 5ను వెంటనే రద్దు పరచాలి



**వి.కోట మేజర్‌న్యూస్:** మండలంలో గ్రామ సచివాలయ సిబ్బంది బదిలీలు నిమిత్తం ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 5ను వెంటనే రద్దు పరచాలని వి.కోట ఎంపిడిఓ ఈశ్వర్‌కు వినతిపత్రం సమర్పించారు. గ్రామ సచివాలయ సిబ్బంది మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులకి సొంత మండలాల్లో పోస్టింగ్ ఇవ్వకూడదు అనే కొత్త నిబంధన విధించారని. గతంలో గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకి రెండుసార్లు బదిలీలు జరిగాయన, కానీ అప్పుడు ఇలాంటి నిబంధన దించలేదని గ్రామ వార్డ సచివాలయాల్లో విధులు నిర్వహిస్తున్న మాకు ప్రస్తుతం వచ్చే జీతం కేవలం 29 వేలు మాత్రమే అని 85 శాతం మంది ఉద్యోగులు వారి వారి సొంత మండలాల్లోనే విధులు నిర్వహిస్తున్నాము మేము అందరం ఉన్నత చదువులు చదువుకొని ఉద్యోగాలు లేక సదర ప్రాంతాలకు వెళ్లి చాలా చాలని జీతాలతో ప్రైవేట్ ఉద్యోగాలు చేయలేక సచివాలయ ఉద్యోగా లుగా చేస్తున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. మాకు వచ్చే జీతం తక్కువ అయినప్పటికీ సొంత గ్రామానికి దగ్గరలో ఉండడం వలన కుటుంబాలను నెట్టుకోస్తున్నామని. ఇప్పుడు సొంతం మండలాల్లో ఉద్యోగం చేయకూడదని ప్రభుత్వం కొత్త నిబంధన వల్ల మాకు వచ్చే ఈ చిన్న జీతంతో సొంత ఊరికి దూరంగా బాడుగ ఇండ్లు, పోయి రావడానికి చార్జీలు వెచ్చించుకొని ఎక్కడో ఉద్యోగం చేయడమనేది చాలా భారంగా ఉంటుందని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామ, వార్డు సచివాలయ ఉద్యోగులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పురపాలక శాఖ మంత్రిని కలిసిన
# తుడా చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తుడాభివృద్ధికి ప్రత్యేక నిధులను మంజూరు చేసి సహకరించాలని పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణను తిరుపతి పట్టణ అభివృద్ధి సంస్థ చైర్మన్ డాలర్స్ దివాకర్ రెడ్డి మంగళవారం కోరారు. విజయవాడలో మంత్రి పొంగూరు నారాయణను కలిసిన తుడాచైర్మన్ ఆయనను ఘనంగా సత్కరించారు. అనంతరం మంత్రులతో భేటీ అయ్యారు. గత ప్రభుత్వం హయాంలో తుడాను పూర్తిగా నిర్వీర్యం చేశారని చైర్మన్‌లుగా వ్యవహరించిన వారు తుడా నిధులను సొంత ప్రయోజనాలకు వాడుకున్నారని మంత్రికి వివరించారు. తుడాభివృద్ధికి సహకరించాలని కోరారు. తుడాను గాడిలో పెట్టడానికి సంపూర్ణ సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి నారాయణ హామీ ఇచ్చారు. అవినీతికి పాల్పడిన గత చైర్మన్ లకు చట్టపరంగా శిక్ష తప్పదని హెచ్చరించారు.



# రైతులకు నష్టం వాటిల్లకుండా మామిడి కొనుగోలు చేయాలి

**రాష్ట్ర ఉద్యాన, పట్టుపరిశ్రమ శాఖ సంచాలకులు డా. కె.శ్రీనివాసులు**



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** రైతులకు నష్టం వాటిల్లకుండా మామిడి కొనుగోలు చేయాలని రాష్ట్ర ఉద్యాన పట్టుపరిశ్రమ శాఖ సంచాలకులు డా. కె.శ్రీనివాసులు పేర్కొన్నారు. మంగళవారం మధ్యాహ్నం రేణిగుంట సమీపంలోని శ్రీవర్ష జ్యూస్ ప్రాసెసింగ్ యూనిట్‌ను జిల్లా ఉద్యానవన అధికారులతో కలసి ఆయన తనిఖీ చేశారు. శ్రీవర్ష ఫుడ్ ప్రొడక్ట్స్ యూనిట్ ను రాష్ట్ర ఉద్యాన పట్టుపరిశ్రమ శాఖ సంచాలకులు తనిఖీ చేసి అక్కడ ఉన్న ఉద్యాన వన సిబ్బంది దగ్గర రికార్డులను పరిశీలించారు. అనంతరం ప్రాసెసింగ్ యూనిట్ వారితో రైతులకు నష్టం వాటిల్లకుండా మామిడి కొనుగోలు చేయాలని సూచించారు. అనంతరం రైతులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మామిడి సీజన్ ప్రారంభం కాకముందే మామిడి దిగుబడిని దృష్టిలో ఉంచుకొని రైతులు నష్టపోకూడదనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కేజీకి నాలుగు రూపాయల చొప్పున రాయితీని ప్రకటించడం జరిగిందన్నారు. మామిడి దిగుబడి గత సంవత్సర కంటే ఈ సంవత్సరం అధికంగా రావడం జరిగిందన్నారు. మామూలుగా అయితే 5.50 లక్షల టన్నులు దిగుబడి వస్తుంటే, ఈసారి అదనంగా లక్ష టన్నులు మామిడి దిగుబడి రావడం జరిగిందన్నారు. అందువలన రైతుల ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. ప్రతి రైతు దగ్గర నుంచి చివరిమామిడికాయ వరకు కొనుగోలు చేస్తామని తెలిపారు. మామిడి గుజ్జు పరిశ్రమలవద్ద టోకెన్ పద్ధతిని ప్రవేశ పెట్టడం రైతులకు ఊరట కలిగించే అంశమన్నారు. ముందుగా మామిడి కాయలను తీసుకొని వచ్చి జ్యూస్ ఫ్యాక్టరీల వద్ద నిరీక్షణ చేయవద్దని ఆయన రైతులకు సూచించారు.రైతుల వద్ద కొనుగోలుచేయు మామిడికాయల ను ఎప్పటికప్పుడు కంప్యూటర్‌లో నమోదు చేయడం జరుగు తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన శాఖ అధికారి దశరథ రామిరెడ్డి, రైతులు, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రాణయోగ ఆశ్రమంలో కంచి కామకోటి పీఠాధిపతి

**రామచంద్రపురం, మేజర్‌న్యూస్:** ప్రాణ యోగ ఆశ్రమాన్ని కంచి కామ కోటి పీఠాధిపతి విజయంద్ర సరస్వతి మంగళవారం సందర్శించారు. ఆశ్రమ వ్యవస్థాపకులు కైలాస గురూజీ శిష్య బృందం స్వామీజీకి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు అనంతరం భక్తులకు ఆశీర్వచనాలు అందజేశారు. ఆశ్రమ వ్యవస్థాపకులు కైలాస గురూజీ మాట్లాడుతూ స్వామి వారు ఐదు రోజులు ఆశ్రమంలో అందుబాటులో ఉంటారని పరిసర ప్రాంతాలలోని భక్తులు స్వామి వారిని దర్శించుకుని ఆశీర్వాదం పొందవచ్చునన్నారు.



## బీసీ హాస్టల్‌లో ఫుడ్ పాయిజన్‌పై ఎంపీ గురుమూర్తి ఆగ్రహం

**శ్రీకాళహస్తి మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి ప్రభుత్వ బాలుర బీసీ హాస్టల్‌లో కలుషిత ఆహారం కారణంగా పలువురు విద్యార్థులు అస్వస్థతకు గురైన ఘటనపై తిరుపతి పార్లమెంటు సభ్యులు మద్దిల గురుమూర్తి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ఘటనలో సుమారు 16 మంది విద్యార్థులు అనారోగ్యానికి లోనై శ్రీకాళహస్తి ఏరియా హాస్పిటల్‌కి తరలించబడ్డారు. ఈ విషయం తెలిసిన వెంటనే డిల్లీలో ఉన్న ఎంపీ గురుమూర్తి చరవాణి ద్వారా స్థానిక ప్రజా ప్రతినిధులతో మాట్లాడారు. విద్యార్థుల ఆరోగ్య పరిస్థితిని వాకబు చేశారు. అనంతరం జిల్లా బీసి సంక్షేమ శాఖ అధికారితో మాట్లాడిన ఎంపీ విద్యార్థులకు మెరుగైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.



ఈ ఘటనకు దారితీసిన కారణాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎంపీ గురుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ హాస్టళ్లలో పిల్లలకు అందించే ఆహారం విషయంలో నిర్లక్ష్య ధోరణి సహించారనిదన్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాల సిన భాద్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందన్నారు. విద్యార్థులకు ప్రభుత్వ వసతి గృహాలలో ఆరోగ్యకరమైన వాతావరణం ఉండేలా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని పేర్కొన్నారు.

జనం కోసమే
శ్రీ దినపత్రిక సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గదర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116

## తిరుపతిలో ఐటి,టూరిజం అభివృద్ధికి బ్రిటన్ తోడ్పాటు :ఎమ్మెల్యే

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** తిరుపతి అభివృద్ధిపై ఎస్వీ యూనివర్శిటీ, ఐఐటి నిపుణలతో హైదరాబాద్‌లోని బ్రిటిష్ ఎంబసీ డిప్యూటీ హైకమిషనర్ గారెత్ విన్ ఓవెన్ మంగళవారం చర్చించారు. అభివృద్ధి చెందుతున్న సాంకేతికతలలో సంభావ్య సహకారాలు, శ్రామిక శక్తికి నైపుణ్యాభివృద్ధి, పెట్టుబడులకు అవకాశాలను సృష్టించడంపై ఓ ప్రైవేట్ హోటల్ లో చర్చలు జరిగాయి. ఈ చర్చలో ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తిరుపతి కార్పోరేషన్ కమిషనర్ నారపురెడ్డి మౌర్య పాల్గొన్నారు. చెన్నై, బెంగళూరుకు మధ్యలో టైర్-2 ఫిలిగ్రిమ్ టూరిజం సిటీగా, విద్యాసంస్థలకు పుట్టినిల్లుగా తిరుపతి అభివృద్ధి చెందిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గారెత్ విన్ ఓవెన్ కు వివరించారు. టూరిజం, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, ఫుడ్‌ప్రాసెసింగ్ ఇండస్ట్రీస్ ఏర్పాటులో తిరుపతికి ప్రాధాన్యత ఇవ్వాలని ఓవెన్‌ను ఆయన కోరారు. తిరుపతిలో ఐటి పార్క్ ఏర్పాటుకు రాష్ట్ర ఐటిశాఖ మంత్రి లోకేష్ కృతనిశ్చయంతో ఉన్నారని ఎమ్మెల్యే ఓవెన్ దృష్టికి తీసుకెళ్ళారు. కాగా గారెత్‌విన్ ఓవెన్ మాట్లాడుతూ భారతీయ సంస్థలు, పరిశ్రమలతో బలమైన భాగస్వామ్యలను నిర్మించడానికి ఇంగ్లాండ్ కట్టబడి ఉందన్నారు. ఉమ్మడి పరిశోధన, విద్యా మార్పిడి, వాణిజ్య వెంచర్లకు స్పష్టమైన మార్గాలను అన్వేషించడం తమ ప్రథమ లక్ష్యమని ఆయన చెప్పారు. దీని కారణంగా రెండు దేశాలు పరస్పర ప్రయోజనకరమైన ఫలితాలను పొందుతాయని ఆయన తెలిపారు. తిరుపతి అభివృద్ధికి తమ దేశ కంపెనీలు తప్పకుండా సహకారాన్ని అందిస్తామని ఆయన చెప్పారు.



విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో చిత్తూరు జిల్లాలోని కింది మండలాల్లో పనిచేయుటకు ఉత్సాహవంతులైన, యువకులు విలేకరులుగా కావలెను.
కుప్పం నియోజకవర్గం :
1. రామకుప్పం.
పలమనేరు నియోజకవర్గం :
1.గంగవరం, 2.బైరెడ్డిపల్లి
కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్: 9346318232
ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్: 6301107116

## బీసీ హాస్టల్ విద్యార్థులను పరామర్శించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్ :** శ్రీకాళహస్తి బీసీ హాస్టల్ విద్యార్థులను శ్రీకాళహస్తి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో డిసిసి అధ్యక్షులు బాలగురవం బాబుతో ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నటువంటి బీసీ హాస్టల్ విద్యార్థులను పరామర్శించారు. సంబంధిత అధికారులు. వైద్యులతో సంప్రదించి విద్యార్థులకు మెరుగైన వైద్య అందించాలని దీనికి కారణమైన సంబంధిత అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. ఈ సందర్భంగా డిసిసి అధ్యక్షులు బాలగురువం బాబు మాట్లాడుతూ అధికారులు నిర్లక్ష్యం వల్లే విష ఆహారం పిల్లలకు పెట్టడం జరిగిందని, ఇటువంటి నిర్లక్ష్యం ధోరణిని వీడాలని తెలియజేశారు. తలపా దామోదరం రెడ్డి మాట్లాడుతూ నేటి బాలలే రేపటి పౌరులని భారతదేశ భవిష్యత్తు వారేనని, విద్యార్థులపై అధికారుల వైఖరి ఖండించదగినదని దీనికి కారుకులైనటువంటి అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కరీముల్లా, గురుమూర్తి, దేవదానం, దాసరి రత్నం, మురళి, బాబు, సురేంద్ర రెడ్డి, ఆంటోనీ, నవీన్, చందు, శంకర్, బద్రి తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ కూటమి ప్రభుత్వం మామిడి రైతులను ఆదుకోవాలి

**– కార్యక్రమంలో పూతలపట్టు సమన్వయకర్త మాజీ శాసనసభ్యులు డాక్టర్ సునీల్ కుమార్**




**బంగారుపాళ్యం మేజర్‌న్యూస్ :** బంగారుపాళ్యంలో రాష్ట్ర వైఎస్సార్సీపి అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు,మామిడి మార్కెట్ యార్డ్ వద్ద పూతలపట్టు నియోజకవర్గ ఐదు మండలాల వైసిపి నాయకులు కార్యకర్తలు ధర్నా నిర్వహించారు. తోతాపూరి మామిడి కాయ రేటు రోజురోజుకి పడిపోవడంతో, కేజీ రెండున్నర రూపాయల రేటుతో పలకడంతో రైతులు ఆత్మహత్య చేసుకునే పరిస్థితి ఏర్పడింది.దీనిపై కూటమి ప్రభుత్వం సమాధానం చెప్పాలంటూ, పూతలపట్టు నియోజకవర్గ సమన్వయకర్త మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సునీల్ కుమార్ కూటమి ప్రభుత్వాన్ని సూటిగా ప్రశ్నించారు. మామిడి రైతులని కూటమి ప్రభుత్వం ఆదుకోవాలని, గిట్టుబాటు ధర కల్పించాలని, ప్రభుత్వం చెప్పిన విధంగా 8 రూపాయలు చెల్లించాలని, అదనంగా ప్రభుత్వం ఇచ్చే 4 రూపాయలతో పాటు, మొత్తం రైతులకు 12 రూపాయలు చెల్లించాలని డిమాండ్ చేశారు.గతంలో రైతుల పట్ల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సానుభూతి నిర్ణయాలు తీసుకున్నదని, రైతు బాగుపడాలి రైతుకు న్యాయం చేయాలి మామిడికాయ ఒక గిట్టుబాటు ధర రావాలి అంటూ బ్యానర్లు చేత పట్టుకుని మీడియా ముందు ప్రసంగించారు.ఈ సందర్భంగా జిల్లా వైకాపా మహిళా కార్యదర్శి గౌహుతి సుబ్బారెడ్డి మాట్లాడుతూ, చిత్తూరు జిల్లాలో రైతుల పరిస్థితి చూస్తుంటే,తోతాపురి మామిడి ధర ఎప్పుడూ లేని విధంగా రెండున్నర రూపాయలకు అమ్ముకోవడం రైతులు చరిత్రలో ఎప్పుడు చూడలేదని, తమ పొలంలో పండిన మామిడి ఇదివరకు 10 ట్రాక్టర్ లోడ్ల కాయలను కేజీ ధర రెండున్నర రూపాయల రేటుతో అమ్ముకోవడం ఇంతకంటే మరో దారుణం ఏమి లేదని ఆమె వాపోయారు. పూతలపట్టు నియోజవర్గ ఎమ్మెల్యే కలికిరి మురళీమోహన్ ఇప్పటికైనా రైతుల పట్ల కరుణించి కక్ష సాధింపు లేకుండా ప్రతి ఒక్క రైతుకు న్యాయం చేయాలని, నియోజకవర్గంలో ఒక తెలుగుదేశం పార్టీకే కాక అందరికి న్యాయం చేయాలని, దైవానుగ్రహంతో శాసనసభ్యులుగా అవకాశం అందుకున్న మీరు రైతుల పట్ల కరుణ చూపించాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఐదు మండలాల కన్వీనర్లు, పాలేరు రామచంద్రారెడ్డి, హరిరెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ధనంజయ రెడ్డి, బంగారుపాళ్యం మండల వైఎస్సార్సీపీ నాయకులు శిరీష్ రెడ్డి,ప్రవీణ్ రెడ్డి, దత్తాత్రేయ రెడ్డి,ప్రకాష్ రెడ్డి, అరుణామలై రెడ్డి, పాలాక్షి రెడ్డి, నలగాంపల్లి థామస్,. ప్రకాష్ రెడ్డి చిత్తూరు జిల్లా సేవాదళ్ అధ్యక్షులు. కిషోర్ కుమార్ రెడ్డి, పూతలపట్టు.రామచంద్ర .బీసీ నాయకులు వెలుతురు చేను సుబ్రహ్మణ్యం, జొన్నావుల సురేంద్ర, రఘు, షాకీర్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నాగరాజ, చిత్తూరు జిల్లా సోషల్ మీడియా రెడ్డప్ప. బంగారుపాలెం సోషల్ మీడియా శైలేష్. విజయ్ రెడ్డీ రఘు. రఘుపతి రాజు, మండల యువత అధ్యక్షులు గజేంద్ర, జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, వైయస్సార్సీపి నియోజకవర్గ కార్యకర్తలు, నాయకులు, ఐదు మండలాల రైతులు పాల్గొన్నారు

## పని చేస్తున పారిశుద్ధ కార్మికులకు కనీస వేతనాలు రూ.26వేలు ఇవ్వాలి

**నగరి మేజర్ న్యూస్ :**చిత్తూరు ప్రభుత్వ హాస్పిటల్లో పని చేస్తున పారిశుద్ధ కార్మికులకు కనీస వేతనాలు 26 000 వేలు ఇవ్వాలి ..ఏఐటీయూసీ డిమాండ్ చిత్తూరు హాస్పిటల్ లో పనిచేయు పరిశుద్ధ కార్మికుల విస్తృత స్థాయి జనరల్ బాడీ సమావేశం ఆ యూనియన్ అధ్యక్షులు మణికంఠ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్య అతిధులు పాల్గొన్న ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు నాగరాజు ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి దాసరి చంద్ర , మాట్లాడుతూ కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్మికులకు పోరాడి ప్రాణం త్యాగం చేసి సాధించుకున్న 44కార్మిక చట్టాలను బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ సంస్థలకు అనుకూలం గా 4 కోడ్లుగా తీసుకు రావడం ఏఐటీయూసీగా తీవ్రంగా ఖండిస్తున్నాము.అంతేకాకుండా సుప్రీం కోర్టు ఆదేశాలు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని చెప్పిన ప్రభుత్వాలు అమలు పరచడం లేదు. రాష్ట్రంలో ఉన్న కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా కార్మికులకు వేతనాలు పెంచ కుండా కార్మికులు పోరాటం చేసి సాధించుకున్న 8 గంటల పని విధానాన్ని 10 గంటలకు పెంచడం దుర్మార్గం దీనిని రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ఉద్యోగ కార్మికుల ఐక్యతతో రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. శానిటేషన్ కార్మికులు కనీస వేతనం 26 వేలు ఇవ్వాలని ప్రభుత్వ నీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి కోదండయ్య ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు నాగరాజు ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి దాసరి చంద్ర ,వర్కింగ్ ప్రెసిడెంట్ రమాదేవి మెడికల్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడు వెంకటేశ్, కార్యదర్శి జయచంద్ర , లత , యూనియన్ అధ్యక్షులు మణికాండ కోశాధికారి దామోదరంరెడ్డీ , జనార్ధన,కావేరి రంజిత. పుష్పాంజలి సుబ్బమ్మ, కార్మికులు పాల్గొనారు.



## ఉర్దూ పాఠశాలలో అడ్మిషన్‌లు ప్రారంభం

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** కార్వేటినగరం మేజర్ పంచాయతీలో ఉన్న ఉర్దూ స్కూల్ నందు బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమం నిర్వహించి పిల్లలకు స్కూల్ బ్యాగ్స్ మరియు పుస్తకాలు పంపిణీ చేసిన ఎంఈవో ఉర్దూ భాషను గౌరవిస్తూ ప్రతి పిల్లల తల్లి తండ్రులు తమ పిల్లలను ఉర్దూ స్కూల్‌లో చేర్పించాలని చెప్పడం జరిగింది ,అదే విధంగా విద్యార్థులను ఉర్దూ పాఠశాలలో చేర్చుటకు విశేష కృషిచేసిన ప్రభుత్వ సర్ ఖాజీ కే.జాఫర్ అలీ హానఫీ, విద్యాశాఖ తరపున ప్రత్యేక అభినందనలు తెలియచేశారు, కార్యక్రమంలో ఎస్.టి.యు.సీనియర్ మైనారిటీ నాయకులు ఢంకా హమీద్ బాషా,గవర్నమెంట్ సర్ ఖాజీ కే. జాఫర్అలీ, జిల్లా మైనారిటీ సెల్ ఆర్గనైజింగ్ సెక్రటరీ షేక్ సందాని, ఉర్దూ స్కూల్ ప్రధాన ఉపాధ్యాయురాలు జబినా సుల్తానా,సహిత విద్యా ఉపాధ్యాయులు సింధూజ, రేఖా, పిల్లల తల్లి తండ్రులు పాల్గొన్నారు.



## పంచాయతీరాజ్ కమిటీ అధ్యక్షులుగా ఆకుల గోపి

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** మండల పంచాయతీరాజ్ విభాగ కమిటీ అధ్యక్షులుగా ఎంపికైన సిడి కంద్రిగ పంచాయతీకి చెందిన ఆకుల గోపి ఎంపిక చేశారు. ఇతన్ని ఏకగ్రీవంగా ఎన్నికల్లో సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఉప డిప్యూటీ సీఎం నారాయణస్వామి, వారి కుమార్తె రాష్ట్ర మహిళా నాయకురాలు శ్రీమతి కృపాలక్ష్మి, ఎంపీపీ లతాబాలాజీకి, సర్పంచ్ ధనుంజయవర్మలకు, పార్టీ అధ్యక్షులు శేఖర్ రాజు వైఎస్ఆర్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రజలకు నన్ను పంచాయతీరాజ్ విభాగ కమిటీ అధ్యక్షులుగా ఎంపిక చేసినందుకు ఆకుల గోపి ధన్యవాదాలు, కృతజ్ఞతలు తెలిపారు.





## మా స్కూలు మాకు కావాలి

**– శివనాథపురం ప్రాథమిక పాఠశాల విద్యార్థులు, వారి తల్లిదండ్రుల ఆవేధన**

**తొట్టంబేడు మేజర్ న్యూస్:** మండలంలోని శివనాథపురం గ్రామం ప్రాథమిక పాఠశాలను రామచంద్రపురం గ్రామానికి మారుస్తూ అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈ విషయమై పిల్లలు వారి తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు శివనాథపురం నుంచి రామచంద్రపురం సుమారు నాలుగు కిలోమీటర్ల దూరం ఉందని పిల్లలు వచ్చి వెళ్లడానికి కష్టతరమ వుతుందని మా బడి మాకు కావాల్సిందేనని విద్యార్థులు వారి తల్లిదండ్రులు గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

## ప్రకృతి వ్యవసాయంలో ప్రధానమైనది నవధాన్యాల సాగు

**తడ మేజర్ న్యూస్:** భూమిని సారవంతంగా మార్చేందుకు వివిధ రకాల నవధాన్యాలు సాగు చేసి పూత దశలో భూమిలో కలియదున్నడం వల్ల భూమి సారవంతంగా మారుతుందని భూమిలో సేంద్రీయ కర్బన శాతం పెరుగుతుందని తద్వారా అధిక దిగుబడులు పొందవచ్చునని తిరుపతి జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి స్వామి కొండయ్య రైతులకు తెలియజేశారు. మంగళవారం తడ మండలం మాంబట్టు రైతు సేవా కేంద్రం పరిధిలోని వెండ్లూరుపాడు గ్రామంలో పర్వత రెడ్డి కిషోర్ రెడ్డి అనే ప్రకృతి వ్యవసాయ రైతు ఇంటి వద్ద బయో రిసోర్చ్ సెంటర్ ను స్వామి కొండయ్య ప్రారంభించారు. వివిధ రకాల నవధాన్యాలు కలిపి వందనవధాన్యాల కిట్లు తయారు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయంలో అవసరమయ్యే వివిధ రకాల కషాయాలు, దేశీయ వరి విత్తనాలు, ఘన జీవామృతం, పసుపు తెలుపు రంగు జిగురు పళ్ళే లు ప్రకృతి వ్యవసాయంలో అవసరమయ్యే ఇన్పుట్స్ బయో రిసోర్స్ సెంటర్ ద్వారా రైతులకు అందుబాటులో తీసుకొచ్చేందుకు ప్రారంభిస్తున్నామని అదేవిధంగా ప్రకృతి వ్యవసాయంలో పండించిన ఆహార ఉత్పత్తులు బియ్యం, చిరుధాన్యాలు, వివిధ రకాల ఉత్పత్తులు వినియోగదారులకు బయో రిసోర్స్ సెంటర్ ద్వారా అందుబాటులోకి తీసుకొస్తున్నామని తెలియజేశారు. అదేవిధంగా ప్రతి రైతుకు ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కలిగి ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం ఏపీ సి ఎన్ ఎఫ్, రైతు సాధికార సంస్థ ఆధ్వర్యంలో ప్రతి గ్రామంలో ప్రకృతి వ్యవసాయాన్ని



విస్తరింప చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని ప్రకృతి వ్యవసాయంలో పండించిన ఉత్పత్తులు ఆహారంగా తీసుకోవడం వల్ల సంపూర్ణ ఆరోగ్యం పొందవచ్చునని తెలియజేశారు తిరుపతి జిల్లా బయో రిసోర్స్ సెంటర్ యమ్ టి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి గ్రామంలోనూ బయో రిసోర్స్ సెంటర్ అందుబాటులోకి తీసుకొని రావడం వల్ల ప్రకృతి వ్యవసాయంలో అవసరమయ్యే ఇన్పుట్స్ అందుబాటులో ఉంటాయని అందువలన రైతులకు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు అనుసరించడం సులభతరం అవుతుందని అదేవిధంగా మండల స్థాయిలో కూడా బయో రిసోర్స్ సెంటర్ ను అందుబాటులోకి తీసుకొస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఇన్చార్జులు రమణ, శ్రీనివాసులు, మారెయ్యా, నీర్మల,సంజీవయ్యా,సూళ్లూరుపేట డివిజన్ ప్రకృతి వ్యవసాయ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.